TGTEL/26/A4846

# నవ సంఘర్షణ

తెలుగు దినపత్రిక

www.navasangharshana.com

CEO &Chief Editor: Medi Naresh

హైదరాబాద్ సంపుటి: 01. సంచిక: 49 గురువారం 24-9-2026 చీఫ్ ఎడిటర్: మేడి నరేష్ పేజీలు-8 వేల:2.00/-

## ఈసీలో విభేదాలపై గరం గరం




నవతెలంగాణ

ఎన్నికల సంఘంలో అంతర్గత విభేదాలు ఉన్నాయంటూ వెలువడిన నివేదిక రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ నిర్ణయాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్‌సింగ్ సంధు, వివేక్ జోషి పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న మీడియా కథనాన్ని ప్రతిపక్ష పార్టీలు ప్రస్తావిస్తూ సీఈసీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్)ను నిలిపివేయాలని, ఇప్పటికే చేసిన మార్పులను రద్దు చేయాలని కోరాయి. గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో తమకు తెలియకుండా నిర్ణయాలు లేదా ఆదేశాలు వెలువడ్డాయని ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు నమోదు చేసినట్లు జాతీయ మీడియా పేర్కొంది. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు--పునరుద్ధరణ, ఫారం-6లో మార్పులు, ఓటర్ల జాబితా డేటాబేస్‌కు ప్రాప్యత, ఎన్నికల సంఘం డిజిటల్ వ్యవస్థల నిర్వహణ వంటి అంశాలు ఈ అభ్యంతరాల్లో ఉన్నట్లు తెలిపింది. ఒకే రోజున నాలుగు అభ్యంతరాలు నమోదైనట్లు నివేదిక పేర్కొంది. దీనిపై ప్రతిపక్షాలు స్పందించాయి.

## 391కి చేరిన బిలియనీర్లు

- కొత్తగా మరో 27 మంది కుబేరులు
- దేశంలో పెరుగుతున్న శ్రీమంతుల సంపద
- ఏడాదిలో 13 శాతం పెరుగుదల
- అగ్రస్థానంలో అదానీ కుటుంబం :
- హురున్ ఇండియా రిచ్ లిస్ట్ నివేదిక వెల్లడి

దేశంలో కుబేరుల సంఖ్య, వారి సంపద మరింత పెరిగింది. గతేడాదితో పోలిస్తే కొత్తగా 27 మంది డాలర్ బిలియనీర్లు జాబితాలో చేరడంతో మొత్తం సంఖ్య 391కి చేరింది. కనీసం రూ.1,000 కోట్ల సంపద కలిగిన 1,810 మంది సంపన్నుల మొత్తం సంపద ఏడాదిలో 12.8 శాతం పెరిగి రూ.187.5 లక్షల కోట్లకు చేరినట్లు ఎం3ఎం హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2026 నివేదిక వెల్లడించింది. గౌతమ్ అదానీ కుటుంబం రూ.9.23 లక్షల కోట్ల సంపదతో అగ్రస్థానంలో ఉండగా, ముకేశ్ అంబానీ కుటుంబం రూ.8.63 లక్షల కోట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఏఐ, రక్షణ, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీ, సెమీకండక్టర్లు, తయారీ రంగాల నుంచి కొత్త కుబేరులు వెలుగులోకి వస్తున్నట్లు నివేదిక పేర్కొంది.

02





02

## ఓఐసీ దేశాలకు భారత్ వార్నింగ్

- జమ్మూకశ్మీర్‌పై ఓఐసీ వ్యాఖ్యలను తిరస్కరించిన భారత్
- జమ్మూకశ్మీర్ అంశంపై ఓఐసీకి ఎలాంటి హక్కు లేదన్న కేంద్రం
- జమ్మూకశ్మీర్, లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమని స్పష్టీకరణ
- రాజకీయ జోక్యాన్ని సహించబోమని విదేశాంగ శాఖ హెచ్చరిక
- పాకిస్థాన్ తప్పుడు ప్రచారానికి వేదిక కావొద్దని ఓఐసీకి సూచన
- ఉగ్రవాద సమస్యపై పాకిస్థాన్‌ను నిలదీయాలని హితవు
- ఓఐసీ వైఖరి ఆ సంస్థ విశ్వసనీయతను దెబ్బతీస్తోందన్న భారత్



## కేటీఆర్ హెచ్చరికతో దిగొచ్చిన రేవంత్

- హడావుడిగా విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు నిల్వలపై సీఎం రివ్యూ
- కేసీఆర్ ప్రభుత్వంపై నెపం నెట్టి తప్పించుకొనే యత్నం
- మొన్న జూరాల డ్యామ్ నీటి విడుదలలోనూ ఇదే తీరు
- బీఆర్ఎస్ అల్టిమేటంతోనే కదిలిన రేవంత్ ప్రభుత్వం

హైదరాబాద్,

థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి నిలిచిపోవడంపై ప్రజల ముందు నిజనిజాలు బట్టబయలు చేస్తామని కేటీఆర్ హెచ్చరించడం, బీఆర్ఎస్ పోరాటాని కి సిద్ధంకావడంతో సర్కార్‌లో కదలిక వ చ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అల్టిమేటంతో దిగొచ్చిన రేవంత్ సర్కా ర్.. బుధవారం రాత్రి హడావుడిగా విద్యు త్తు ఉత్పత్తి, బొగ్గు నిల్వలపై సమీక్ష చేసిం ది. మొన్న జూరాల నీటి విడుదల విషయంలోనూ కేటీఆర్ అల్టిమేటంతోనే మే ల్కొన్న సర్కార్.. ఆగమేఘాల మీద నీటి విడుదలపై కర్ణాటకతో చర్చలు జరిపి ఒత్తి డి తెస్తున్నట్టు బిల్డప్ ఇచ్చింది. ఆలస్యంగా కండ్లుతెరిచి నీటిని విడుదల చేస్తామని ప్రకటించింది.ఇక విద్యుత్, బొగ్గు నిల్వల విషయంలోనూ ఇదే తరహాలో వ్యవహరించిం ది.

-మిగతా 2 లో

## ఖైరతాబాద్‌పై మూడు పార్టీల గురి

వ్యవహారం కోర్టుకెక్కినా ఆగని రాజకీయ పార్టీల వ్యూహాలు

ఉప ఎన్నిక జరిగితే బలమైన ముక్కోణపు పోటీకి ఛాన్స్

- సత్తా చాటుకుంటామన్న ధీమాతో ఎవరికి వారు కసరత్తు
- బీఆర్ఎస్ నుంచి పోటీకి అంటున్న నలుగురి ఉత్సాహం
- అధికార కాంగ్రెస్ నుంచి దానం బరిలో దిగే అవకాశం
- బీజేపీ నుంచి చింతల రామచంద్రారెడ్డి, ఇంద్రసేన్ రెడ్డి పేర్లు




హైదరాబాద్,

హైదరాబాద్ అసెంబ్లీ సీట్లన్నింటిపై మూడు ప్రధాన పార్టీలు దృష్టిసారించాయి. ఇప్పుడున్న ఎమ్మెల్యే దానం నాగేందర్ పై హైకోర్టు వేటు వేయడంతో.. ప్రస్తుతం ఆ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరుకుంది. న్యాయ నిపుణులు, రాజకీయ విశ్లేషకులు అంచనాల మేరకు దేశ అత్యున్నత నాయ్యాస్థానంలో హైకోర్టు తీర్పునకే ప్రాధాన్యం దక్కే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మూడు పార్టీల్లోనూ పార్టీల రాజకీయ వ్యూహాలు, ప్రతివ్యూహాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఉప ఎన్నిక జరిగితే బలమైన ముక్కోణపు పోటీ ఉండే అవకాశం కనిపిస్తోంది. ఎవరికి వారు సత్తా చాటుకుంటామన్న ధీమాతో ఉన్నారు. నగరం నడిబొడ్డునున్న నియోజకవర్గానికి

-మిగతా 2 లో




02

## రాష్ట్రాలకు ఇంఛార్జిలను నియమించిన బీజేపీ..

- 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు ఇన్‌చార్జ్‌ల నియామకం
- తెలంగాణ ఇన్‌చార్జ్‌గా సునీల్ బన్సల్ కొనసాగింపు
- తెలంగాణ సహ ఇన్‌చార్జ్‌లుగా అభయ్ పాటిల్, రేఖా శర్మ
- ఏపీ ఇన్‌చార్జ్‌గా అరవింద్ భదౌరియా.. సహ ఇన్‌చార్జ్‌గా వనతి శ్రీనివాసన్
- ఒడిశా ఇన్‌చార్జ్‌గా దగ్గుబాటి పురందేశ్వరి
- తమిళనాడు సహ ఇన్‌చార్జ్‌గా డీకే అరుణ
- హర్యానా, ఛత్తీస్‌గఢ్ బాధ్యతలు స్మృతి ఇరానీకి
- ఉత్తరప్రదేశ్ ఇన్‌చార్జ్‌గా వినోద్ తావడే
- తమిళనాడు, ఉత్తరాఖండ్ ఇన్‌చార్జ్‌గా రామ్ మాధవ్
- పార్టీ సంస్థాగత మార్పుల్లో భాగంగా కొత్త నియామకాలు



## పండుగల కోసం మనుషుల్ని చంపలేం!

- పండుగ ఊరేగింపుల్లో బాణసంచా, లేజర్ లైట్లపై నిషేధం
- కాలుష్య నివారణకు బాంబే హైకోర్టు కీలక ఆదేశాలు
- అధిక తీవ్రత కాంతి లైట్ల వినియోగంపైనా నిషేధం
- పండుగల వేళ కాలుష్య నియంత్రణకు ముందస్తు చర్యలు
- శబ్ద కాలుష్య నియంత్రణకు నిర్వాహకులు పరిమితి పరికరాలు ఏర్పాటు చేయాలి
- శబ్ద పరిమితులు ఉల్లంఘిస్తే డిపాజిట్ మొత్తం జప్తు చేయాలని ఆదేశం

02

పండుగల పేరుతో ప్రజల ఆరోగ్యానికి, ప్రాణాలకు ముప్పు కలిగించే కాలుష్యాన్ని అనుమతించలేమని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. మహారాష్ట్రలో రోడ్లు, వీధుల్లో జరిగే పండుగ ఊరేగింపుల్లో బాణసంచా, లేజర్ లైట్లు, అధిక తీవ్రత కాంతి లైట్ల వినియోగంపై నిషేధం విధించింది. శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు నిర్వాహకులు పరిమితి పరికరాలు ఏర్పాటు చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే డిపాజిట్ మొత్తాన్ని జప్తు చేయాలని ఆదేశించింది. ప్రజలు అనారోగ్యానికి గురికావడం లేదా ప్రాణాలు కోల్పోవడం పండుగ వేడుకల ఉద్దేశం కాదని వ్యాఖ్యానించింది.

## డిసెంబర్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

ఏర్పాట్లు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలి



- తెలంగాణ భవిష్యత్తు, ఆర్థిక ప్రగతిని కొత్త శిఖరాలకు చేర్చే చారిత్రాత్మక ఘట్టమిది
- అధికారులంతా స్ఫూర్తితో భాగస్వాములు కావాలి
- డిసెంబర్ 7 నుంచి 9 వరకు ప్రపంచ పెట్టుబడుల సదస్సు
- దేశ, విదేశాల్లో రోడ్‌షోలు.. వార్‌రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా 2026 డిసెంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ - 2026' ఏర్పాట్లను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. "తెలంగాణ భవిష్యత్తును, రాష్ట్ర ఆర్థిక ప్రగతిని కొత్త శిఖరాలకు చేర్చే ఈ చారిత్రాత్మక ఘట్టంలో అధికారులంతా భాగస్వాములై 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026'ను దిగ్విజయం చేయాలి" అని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చేందుకు నిర్వహించనున్న

-మిగతా 2 లో



02

## బెంగాల్‌లో మళ్లీ ఎన్నికలు జరపాలి

- పాత ఓటరు జాబితాతో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి:
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలి: మమత
- ఎన్నికల సంఘం, బీజేపీ కలిసి పనిచేశాయని ఆరోపణ
- ఎస్ఐఆర్ ప్రక్రియతో ఓట్ల తొలగింపు జరిగిందని ఆరోపణ
- బెంగాల్ ఎన్నికల్లో భారీ కుట్ర జరిగిందని విమర్శ
- జ్ఞానేశ్ కుమార్‌కు పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని వ్యాఖ్య
- ఎన్నికల సంఘం బీజేపీకి రక్షణ కల్పించిందని ఆరోపణ
- ఎస్ఐఆర్‌పై ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాల నేపథ్యంలో మమత డిమాండ్లు
- 2026 బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ 207, టీఎంసీ 80 స్థానాలు గెలుచుకున్నాయి



## తెలంగాణలో 3 రోజులు భారీ వర్షాలు!

- తీరం వైపు దూసుకొస్తున్న తీవ్ర వాయుగుండం
- బుధవారం అర్ధరాత్రి కళింగపట్నం దక్షిణాన తీరం దాటే అవకాశం
- గురు, శుక్రవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- వరంగల్, ఖమ్మం, పెద్దపల్లి, సూర్యాపేట జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక
- ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, నల్లగొండ జిల్లాల్లో భారీ వర్షాలు
- 26న ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలకు అవకాశం

హైదరాబాద్,

పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉన్నదని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. గోపాల్‌పురం-కళింగ పట్ణణానికి సమీపంలో తీవ్ర వాయుగుండంగా బలపడి బుధవారం అర్ధరాత్రి కళింగపట్నం దక్షిణ తీరాన్ని దాటే అవకాశం ఉన్నదని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో తెలంగాణలో గురు, శుక్రవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని

-మిగతా 2 లో

# ఓఐసీ దేశాలకు భారత్ వార్నింగ్

జమ్మూకశ్మీర్‌పై ఓఐసీ వ్యాఖ్యలను తిరస్కరించిన భారత్
జమ్మూకశ్మీర్ అంశంపై ఓఐసీకి ఎలాంటి హక్కు లేదన్న కేంద్రం
జమ్మూకశ్మీర్, లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమని స్పష్టీకరణ
రాజకీయ జోక్యాన్ని సహించబోమని విదేశాంగ శాఖ హెచ్చరిక
పాకిస్థాన్ తప్పుడు ప్రచారానికి వేదిక కావొద్దని ఓఐసీకి సూచన
ఉగ్రవాద సమస్యపై పాకిస్థాన్‌ను నిలదీయాలని హితవు
ఓఐసీ వైఖరి ఆ సంస్థ విశ్వసనీయతను దెబ్బతీస్తోందన్న భారత్

న్యూఢిల్లీ:
: జమ్మూ కాశ్మీర్ అంశంపై మాట్లాడే హక్కు ఓఐసీ దేశాలకు లేదని ఇండియా తెలిపింది. ఈ అంశంపై స్పందించిన ఇండియా ఓఐసీ తీరును తప్పుబట్టింది. ఈ మేరకు బుధవారం కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ఒక ప్రకటన చేసింది. కుదిరితే తీవ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పాలని సూచించింది. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం అమెరికాలో జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశాల్లో ఓఐసీ తరఫున టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ మాట్లాడాడుదక్షిణాసియాలోని అనేక సమస్యల్ని, వివాదాల్ని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జమ్మూ కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. అయితే, సంబంధం లేకుండా జమ్మూ కాశ్మీర్ అంశం గురించి మాట్లాడటాన్ని ఇండియా తప్పుబట్టింది. జమ్మూ కాశ్మీర్ గురించి మాట్లాడే హక్కు ఓఐసీ కాంటాక్ట్ గ్రూప్‌నకు లేదన్నారు. అంతేకాదు.. జమ్మూ కాశ్మీర్, లదాక్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమని, వీటి విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యాన్ని సహించబోమని విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటించింది. పాకిస్తాన్ చేస్తున్న ఈ ఉద్దేశపూర్వక, తప్పుడు ప్రచారాన్ని నమ్మే బదులు.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పాలని కేంద్రం సూచించింది. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ ప్రోత్సహిస్తుంది అనేందుకు ఆధారాలున్నాయన్నారు. అనవసర విషయాలపై ఓఐసీ స్పందించి ఆ గ్రూపునకు ఉన్న విశ్వసనీయతను పోగొట్టుకోవద్దని హితవు పలికింది. ఓఐసీ అంటే.. ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోపరేషన్. ఇందులో పాకిస్తాన్‌తోపాటు టర్కీ సౌదీ అరేబియా, అజార్ బైజాన్, నైగర్ దేశాలు సభ్యులుగా ఉన్నాయి.

# రాష్ట్రాలకు ఇంఛార్జిలను నియమించిన బీజేపీ..

28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు ఇన్‌చార్జ్‌ల నియామకం
తెలంగాణ ఇన్‌చార్జ్‌గా సునీల్ బన్సల్ కొనసాగింపు
తెలంగాణ సహ ఇన్‌చార్జ్‌లుగా అభయ్ పాటిల్, రేఖా శర్మ
ఏపీ ఇన్‌చార్జ్‌గా అరవింద్ భదౌరియా.. సహ ఇన్‌చార్జ్‌గా వనతి శ్రీనివాసన్
ఒడిశా ఇన్‌చార్జ్‌గా దగ్గుబాటి పురందేశ్వరి
తమిళనాడు సహ ఇన్‌చార్జ్‌గా డీకే అరుణ
హర్యానా, ఛత్తీస్‌గఢ్ బాధ్యతలు స్మృతి ఇరానీకి
ఉత్తరప్రదేశ్ ఇన్‌చార్జ్‌గా వినోద్ తావడే
తమిళనాడు, ఉత్తరాఖండ్ ఇన్‌చార్జ్‌గా రామ్ మాధవ్
పార్టీ సంస్థాగత మార్పుల్లో భాగంగా కొత్త నియామకాలు




వివిధ రాష్ట్రాలకు బీజేపీ ఇంఛార్జిలను, కో ఇంఛార్జిలను నియమించింది. పార్టీ వ్యవస్థాగత నిర్మాణం, మార్పులలో భాగంగా 28 రాష్ట్రాలకు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు ఇంఛార్జిలను, కో ఇంఛార్జిలను నియమిస్తూ బీజేపీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ ఆదేశాలు జారీ చేశారు. బాధ్యతలు అందుకున్న వారిలో పలువురు సీనియర్ లీడర్లు, కేంద్ర మంత్రులు కూడా ఉన్నారు.తెలంగాణకు సునీల్ బన్సల్‌ను ఇంఛార్జిగా, అభయ్ పాటిల్, రేఖా శర్మను కో ఇంఛార్జిలుగా నియమించారు. ఏపీకి అరవింద్ బదోరియాను ఇంఛార్జిగా, వనతి శ్రీనివాసన్‌ను కో ఇంచార్జిగా నియమించింది. పదవులు అందుకున్న వారిలో కొందరు కొత్తవారు కూడా ఉన్నారు. ఏపీకి చెందిన దగ్గుబాటి పురందేశ్వరిని ఒడిశా ఇంఛార్జిగా నియమించారు. వసుంధరా రాజే, బైజయంత్ జయ్ పాండా, రేఖా వర్మ, తారిక్ మన్సూర్‌లు బీజేపీ ఉపాధ్యక్షులుగా కొనసాగుతారు. మరికొందరిని ఉపాధ్యక్ష స్థానాల నుంచి తప్పించారు. వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన ఇంఛార్జిల వివరాలివి. అండమాన్ నికోబార్ (జై ప్రకాష్), అరుణాచల్ ప్రదేశ్ (దేవేష్ కుమార్), ఆంధ్రప్రదేశ్ (అరవింద్ బదోరియా), అసోం (మంగళ్‌పాండే), బిహార్ (హరీష్ ద్వివేది), చండీగఢ్ (మహేంద్ర పాండే), దాద్రా నగర్ హవేలి, డామన్, దయ్యు (వర్షబెన్ నరేంద్రబాయ్ దోషి), ఢిల్లీ (వినయ్ సహస్రబుద్దె), గోవా (డా.భారతిప్రవీణ్ పవార్), గుజరాత్ (తరుణ్ చుగ్), హరియాణా (స్మృతి ఇరాని), హిమాచల్ ప్రదేశ్ (శ్రీకాంత్ శర్మ), జమ్మూ కాశ్మీర్ (డా.సతీష్ పూనియా), ఝార్కండ్ (గజేంద్ర పటేల్), కర్ణాటక (హరీష్ ద్వివేది), కేరళం (ఎం నాగార్జున), లదాక్ (రాజ్‌కుమార్ భాటియా), లక్షద్వీప్ (జార్జ్ కురియన్), మధ్యప్రదేశ్ (బిప్లవ్ కుమార్ దేవ్), మహారాష్ట్ర (బలిజయంత్ పాండా), మణిపూర్ (డా.రాజ్‌దీప్ రాయ్), మేఘాలయ (కనద్ పుర్కయస్త), మిజోరం (డా.భగవత్ కరాద్), నాగాలాండ్ (అనిల్ కే ఆంటోని), ఒడిశా (దగ్గుబాటి పురందేశ్వరి), పుదుచ్చేరి (కే సురేంద్రన్), పంజాబ్ (డా.సతీష్ పూనియా), రాజస్తాన్ (సంజయ్ భాటియా), సిక్కిం (రాజు బిస్తా), తమిళనాడు (రామ్ మాధవ్), త్రిపుర (మృగాంక దేవ్ వర్మన్), యూపీ (వినోద్ తావ్డే), ఉత్తరాఖండ్ (రామ్ మాధవ్), వెస్ట్ బెంగాల్ (సునీల్ బన్సల్).

# పండుగల కోసం మనుషుల్ని చంపలేం!

పండుగ ఊరేగింపుల్లో బాణసంచా, లేజర్ లైట్లపై నిషేధం
కాలుష్య నివారణకు బాంబే హైకోర్టు కీలక ఆదేశాలు
అధిక తీవ్రత కాంతి లైట్ల వినియోగంపైనా నిషేధం
పండుగల వేళ కాలుష్య నియంత్రణకు ముందస్తు చర్యలు
శబ్ద కాలుష్య నియంత్రణకు నిర్వాహకులు పరిమితి పరికరాలు ఏర్పాటు చేయాలి
శబ్ద పరిమితులు ఉల్లంఘిస్తే డిపాజిట్ మొత్తం జప్తు చేయాలని ఆదేశం



ముంబై:
మహారాష్ట్రలో రోడ్లపై, వీధుల్లో సాగే పండుగ ఊరేగింపుల్లో బాణసంచా, లేజర్ లైట్ల వినియోగంపై పూర్తిగా నిషేధం విధిస్తూ బాంబే హైకోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. పండుగల వేళ కాలుష్యాన్ని అరికట్టేందుకు ఈ చర్యలు తీసుకొంది. అధిక తీవ్రత కాంతి లైట్లపై కూడా కోర్టు నిషేధం విధించింది. తమ ఆదేశాలు ఉల్లంఘనకు గురై నివాసితులకు హాని కలగడానికి ముందే అధికారులు తగిన నిరోధక చర్యలు తీసుకోవాలని చెప్తూ అవేమిటో స్పష్టంగా తెలిపింది.ప్రజలు చనిపోవడం లేదా ఆరోగ్యపరంగా సతమతం కావడం పండుగ వేడుకల ఉద్దేశం కాదని ధర్మాసనం పేర్కొన్నది. వినాయక చవితి లాంటి పండుగల సందర్భంగా తనిఖీ చేయని కాలుష్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. శబ్ద కాలుష్యం జరగకుండా వేడుకల నిర్వాహకులు అంతర్గత శబ్ద పరిమితి పరికరాలను అమర్చుకోవాలని తెలిపింది. శబ్ద పరిమితులను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే డిపాజిట్ మొత్తాన్ని జప్తు చేయాలని ఆదేశించింది.

# 391కి చేరిన బిలియనీర్లు

-కొత్తగా మరో 27 మంది కుబేరులు
-దేశంలో పెరుగుతున్న శ్రీమంతుల సంపద
-ఏడాదిలో 13 శాతం పెరుగుదల
-అగ్రస్థానంలో అదానీ కుటుంబం : హురున్ ఇండియా రిచ్ లిస్ట్ నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ: దేశంలో అధిక ధరలు సామాన్య ప్రజల ఆదాయాలను హరించుకుపోతుంటే వారు మరింత కిందికి దిగజారుతుండగా, మరోవైపు ధనవంతులు మాత్రం కుబేరులుగా మారుతున్నారు. గతేడాదితో పోలిస్తే దేశంలో కొత్తగా 27 మంది డాలర్ బిలియనీర్లు పుట్టుకొచ్చారని ఎం3ఎం హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2026 నివేదిక వెల్లడించింది. దీంతో మొత్తం బిలియనీర్ల సంఖ్య 391కి చేరింది. ఐదేండ్ల క్రితం ఈ సంఖ్య కేవలం 237 గా ఉంది. కనీసం రూ. 1,000 కోట్ల సంపద కలిగిన 1,810 మంది వ్యక్తుల వివరాలను ఈ నివేదిక పరిగణనలోకి తీసుకుంది. వీరి మొత్తం సంపద గత ఏడాదితో పోలిస్తే 12.8 శాతం పెరిగి రూ.187.5 లక్షల కోట్లకు (సుమారు 1.96 ట్రిలియన్ డాలర్లు) చేరుకుందని తెలిపింది. స్టాక్ మార్కెట్లలో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ వ్యాపార వాటాలు, పారిశ్రామిక రంగాల వృద్ధి ఆధారంగా దేశంలోని అత్యంత సంపన్నుల సంపద పెరిగినట్లు ఈ నివేదిక పేర్కొంది. ఈ జాబితాలో చోటు దక్కించుకున్న వ్యక్తుల సగటు సంపద గతంలో రూ. 9,874 కోట్లు ఉండగా.. అది ఇప్పుడు రూ.10,362 కోట్లకు పెరిగింది. జాబితాలోని సంపన్నులు సంయుక్తంగా రోజుకు సగటున రూ.5,833 కోట్ల చొప్పున సంపదను పోగు చేయడం విశేషం.

రెండో స్థానానికి ముకేష్ అంబానీ..

గౌతమ్ అదానీ కుటుంబం రూ.9.23 లక్షల కోట్ల సంపదతో దేశంలోనే అత్యంత సంపన్న కుటుంబంగా అగ్రస్థానంలో ఉంది. గతేడాది అగ్రస్థానంలో ఉన్న ముకేష్ అంబానీ కుటుంబం రూ.8.63 లక్షల కోట్ల సంపదతో రెండో స్థానానికి తగ్గింది. ఈ రెండు కుటుంబాల మధ్య సంపద వ్యత్యాసం రూ.59,400 కోట్లుగా ఉంది. ఎల్ఎన్ మిట్టల్ కుటుంబం రూ.3.39 లక్షల కోట్ల సంపదతో మూడో స్థానంలో నిలిచింది. ఏడాదిలో 93 శాతం సంపద పెరగడం మిట్టల్ కుటుంబాన్ని మూడో స్థానానికి చేర్చింది. సైరస్ ఎస్. పూనావాలా రూ.3.03 లక్షల కోట్లతో నాలుగో స్థానంలో, రోషిణి నాడర్ మల్హోత్రా రూ.2.79 లక్షల కోట్లతో ఐదో స్థానంలో ఉన్నారు. రోషిణి నాడర్ దేశంలోనే అత్యంత సంపన్న మహిళగా కొనసాగుతున్నారు. కుమార మంగళం బిర్లా రూ.2.69 లక్షల కోట్ల సంపదతో ఆరో స్థానంలో ఉండగా, దిలీప్ సంఘ్వి రూ.2.65 లక్షల కోట్లు, అజీమ్ ప్రేమ్‌జీ రూ.2.63 లక్షల కోట్లు, అనిల్ అగర్వాల్ కుటుంబం రూ.2.08 లక్షల కోట్లు, సమీర్ మెహతా కుటుంబం రూ.1.89 లక్షల కోట్ల సంపదతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

ఏఐ, రక్షణ రంగాల్లో కొత్త కుబేరులు

పెట్టుబడిదారుల సంపద నిర్మాణంలో కొత్త రంగాల వాటా పెరుగుతోంది. కృత్రిమ మేధస్సు (ఏఐ), ఏరోస్పేస్, రక్షణ, గ్రీన్ ఎనర్జీ, సెమీకండక్టర్లు, తయారీ రంగాల నుంచి కొత్త సంపన్నులు వెలుగులోకి వస్తున్నారు. ఏఐ రంగానికి చెందిన 19 మంది ఈ ఏడాది జాబితాలో చోటు దక్కించుకోగా.. వారి ఉమ్మడి సంపద రూ.3.07 లక్షల కోట్లకు చేరింది. వీరిలో 15 మంది తొలిసారిగా జాబితాలోకి వచ్చారు. క్యూపీఏఐ సంస్థకు చెందిన నాగేంద్ర నాగరాజ్ రూ.1,700 కోట్ల సంపదతో దేశపు తొలి క్వాంటమ్ కంప్యూటింగ్ రిచ్ లిస్టర్‌గా నిలిచారు.

హైదరాబాద్‌లో 114 మంది..

భారత్‌లో సంపద కేంద్రీకరణ భౌగోళికంగా కూడా మారుతోంది. 465 మంది సంపన్నులతో ముంబయి అగ్రస్థానంలో ఉండగా, న్యూఢిల్లీ 236, బెంగళూరు 129, హైదరాబాద్ 114, చెన్నయ్ 96 మందితో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. మరోవైపు బావ్‌కోట్, సోలన్, మండి గోవింద్‌గఢ్, మీర్జాపూర్ వంటి చిన్న పట్టణాల నుంచి కూడా కొత్త సంపన్నులు జాబితాలోకి రావడం విశేషం

## ఖైరతాబాద్‌పై మూడు పార్టీల గురి

గతంలో ఎప్పుడూ లేనంతగా ఈసారి రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంటోంది. అక్కడి నుంచి బీఆర్ఎస్ నుంచి పోటీపై అంటున్నవారిలో నలుగురు కీలకనేతలు ఉన్నారు. రాజకీయంగా ఆయా నేతల బలాబలాలు, సామాజిక సమీకరణాలపై బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి దానం నాగేందర్ బరిలో దిగే అవకాశం ఉందని రాజకీయంగా చర్చ జరుగుతుంటే, ఆయన వర్గీయులు ప్రచారం చేస్తున్నారు. బీజేపీ నుంచి చింతల రామచంద్రారెడ్డి, యువ నేత ఇంద్రసేన్ రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ టికెట్‌పై 2023లో హైదరాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్.. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు.. సెప్టెంబర్ 18న దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించింది. ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానాన్ని ఖాళీగా ప్రకటించింది. అయితే హైకోర్టు తీర్పుపై దానం నాగేందర్ ఇప్పటికీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఖైరతాబాద్ స్థానాన్ని తిరిగి దక్కించుకునేందుకు బీఆర్ఎస్‌లో మాత్రం అభ్యర్థి ఎంపికపై చర్చ మొదలైనట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఖైరతాబాద్ టికెట్ కోసం పలువురు నేతల పేర్లు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. మొదటగా పిజెఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి పేరు ప్రముఖంగా ప్రచారంలో ఉంది. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ ముందు ఖైరతాబాద్ నుండి పోటీ చేసిన అనుభవం ఆయనకు ఉంది. పిజెఆర్ కుటుంబానికి ఖైరతాబాద్‌తో ఉన్న పాత రాజకీయ అనుబంధం, నియోజకవర్గంలో ఉన్న పరిచయాలు ఆయనకు ప్లస్ పాయింట్లుగా మారవచ్చునే చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో జరుగుతోంది. ఇక దాసోజు శ్రవణ్ పేరు కూడా రేసులో వినిపిస్తోంది. గతంలో ఖైరతాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రవణ్.. ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. నియోజకవర్గంలో ఉన్న అనుబంధంతో పాటు బీసీ సామాజిక సమీకరణలు కూడా ఆయనకు అనుకూలంగా ఉండొచ్చనే చర్చ ఉంది. మరోవైపు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయికిరణ్ యాదవ్ పేరు కూడా తెరపైకి వచ్చింది. ఉపఎన్నికపై చర్చ మొదలైనప్పటి నుంచే సాయికిరణ్‌ను ఖైరతాబాద్ నుండి బరిలోకి దింపే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం ఉంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి పోటీ చేసిన సాయికిరణ్.. ఇప్పుడు అసెంబ్లీ డిసెంబర్ ద్వారా మరోసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి రావాలని చూస్తున్నారనే చర్చ నడుస్తోంది. బీఆర్ఎస్‌లో దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న మన్నె గోవర్ధన్ రెడ్డి పేరు కూడా మరోసారి వినిపిస్తోంది. 2014లో ఖైరతాబాద్ నుండి పోటీ చేసిన మన్నె.. 2018, 2023 ఎన్నికల్లో దానం నాగేందర్‌కు అవకాశం ఇవ్వడంతో పార్టీ నిర్ణయానికి సహకరించారని ఆయన వర్గం చెబుతోంది. దీంతో ఈసారి పార్టీ ఆయన పేరును కూడా పరిశీలించవచ్చునే చర్చ ఉంది. ప్రస్తుతం ఖైరతాబాద్ టికెట్ రేసులో ప్రధానంగా వినిపిస్తున్న పేర్లు.. విష్ణువర్ధన్ రెడ్డి, దాసోజు శ్రవణ్, తలసాని సాయికిరణ్, మన్నె గోవర్ధన్ రెడ్డి. అయితే పేరు ఎవరిదైనా.. బీఆర్ఎస్ అధిష్టానం కొన్ని కీలక అంశాలను పరిశీలించే అవకాశం ఉంది.

ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్న పార్టీలు

రాజకీయంగా అత్యంత ప్రాధాన్యం కలిగిన ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎవరికింత బలం ఉంది? పార్టీ క్యాడర్‌ను ఎవరు సమన్వయం చేయగలరు? స్థానికంగా సామాజిక సమీకరణలు ఎలా ఉన్నాయి? కాంగ్రెస్ అభ్యర్థిని ఎదుర్కొనేందుకు ఎవరి రాజకీయ నేపథ్యం ఉపయోగపడుతుంది? గత ఎన్నికలు, బైపోల్స్‌లో వచ్చిన ఫలితాల నుంచి ఏం నేర్చుకోవాలి? అనే అంశాలపై ఫీడ్‌బ్యాక్ తీసుకునే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఖైరతాబాద్ విషయంలో మాత్రం తొందరపడకుండా సర్వేలు, పార్టీ శ్రేణుల అభిప్రాయాలు, స్థానిక పరిస్థితులను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## డిసెంబర్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

ఈ గ్లోబల్ సదస్సు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. సచివాలయంలో బుధవారం జరిగిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజీవ్ జోషి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లు, ప్రచారం, రోడ్‌షోల నిర్వహణపై డిప్యూటీ సీఎం పక్కా కార్యాచరణను ఖరారు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న రెండో ప్రపంచ సదస్సు ఇదని, దీని ద్వారా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి బలమైన పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. సదస్సు నిర్వహణ పర్యవేక్షణకు దాదాపు 10 ప్రత్యేక అధికారుల కమిటీలను ఏర్పాటు చేశామని, ప్రతి కమిటీకి ఒక సీనియర్ అధికారి నేతృత్వం వహిస్తారని వెల్లడించారు. పనుల రూపకల్పన, బడ్జెట్ అంచనాలు, ఆమోదాల ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. అధికారుల కమిటీలతో పాటు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ను ఏర్పాటు చేసి, వాటికి సంబంధిత మంత్రులను ఛైర్‌పర్సన్లుగా నియమించినట్లు తెలిపారు. ప్రతి కమిటీకి కన్వీనర్లను కూడా నియమించామని, వారు వెంటనే సంబంధిత మంత్రులను కలిసి బాధ్యతలు స్వీకరించి పనులు ప్రారంభించాలని సూచించారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ ప్రతిరోజూ కార్యక్రమాలు జరిగేలా చూడాలని అన్నారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌ను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, సోషల్ మీడియా వేదికలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. "ఈ రోజు నుంచే ప్రతిరోజూ సదస్సుకు సంబంధించిన ఏదో ఒక వార్త మారుమోగాలి. ప్రచారానికి ఆకాశమే హద్దుగా పనిచేసి, పెద్ద సంఖ్యలో అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు హాజరయ్యేలా చూడాలి" అని అధికారులకు స్పష్టం చేశారు.

3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే ధ్యేయం

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న బృహత్తర లక్ష్యంలో ఈ సమ్మిట్ కీలక మైలురాయి కానుందని పేర్కొన్నారు. గతంలో కుదిరిన ఎంవోయూలను కూడా సమీక్షించి, వాటి అమలు పురోగతిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి, ఆర్థిక ప్రగతికి ప్రతి అధికారి భాగస్వామి కావాలని సూచించారు. సదస్సు ఏర్పాట్లను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా రాష్ట్రానికి దీర్ఘకాలికంగా ఉపయోగపడే ఆస్తిగా తీర్చిదిద్దాలని అన్నారు. తెలంగాణకు పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్న దేశాలు, నగరాలు, రంగాలను గుర్తించి దేశీయ, అంతర్జాతీయ రోడ్‌షోలు నిర్వహించేందుకు స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు.

## బెంగాల్‌లో మళ్లీ ఎన్నికలు జరపాలి

**పాత ఓటరు జాబితాతో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి:**
**సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలి: మమత**
**ఎన్నికల సంఘం, బీజేపీ కలిసి పనిచేశాయని ఆరోపణ**
**ఎస్ఐఆర్ ప్రక్రియతో ఓట్ల తొలగింపు జరిగిందని ఆరోపణ**
**బెంగాల్ ఎన్నికల్లో భారీ కుట్ర జరిగిందని విమర్శ**
**జ్ఞానేశ్ కుమార్‌కు పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని వ్యాఖ్య**
**ఎన్నికల సంఘం బీజేపీకి రక్షణ కల్పించిందని ఆరోపణ**
**ఎస్ఐఆర్‌పై ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాల నేపథ్యంలో మమత డిమాండ్లు**
**2026 బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ 207, టీఎంసీ 80 స్థానాలు గెలుచుకున్నాయి**



పశ్చిమ బెంగాల్‌లో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆ రాష్ట్ర మాజీ సీఎం, ఏఐటీసీ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. అంతేకాదు.. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి (సీఈసీ) జ్ఞానేశ్వర్ కుమార్‌ను అరెస్టు చేయాలని మమత డిమాండ్ చేశారు. ప్రస్తుతం సర్ అంశంపై వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ సీఎం మమతా బెనర్జీ బుధవారం మీడియాతో మాట్లాడారు.పశ్చిమ బెంగాల్‌ను దక్కించుకునేందుకు, టీఎంసీని ఓడించేందుకే కేంద్ర ప్రభుత్వం సర్ ప్రక్రియను ప్రారంభించందని మమత ఆరోపించారు. సర్ వల్లే బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిందని, ఈ విషయంలో భారీ కుట్ర జరిగిందని అన్నారు. సర్‌కు ముందే బీజేపై ఐటీ సెల్ ఆఫీసర్ సీమా ఖన్నా రాష్ట్రంలో 58 లక్షల ఓట్లను తొలగించిందన్నారు. తర్వాత మరో 34 లక్షల ఓట్లను తొలగించినట్లు మమత చెప్పారు. సీఈసీ జ్ఞానేశ్వర్, బీజేపీ రెండూ జాయింట్ వెంచర్ కంపెనీలాంటి వారని, ఇద్దరూ కలిసి బీజేపీని బెంగాల్ ఎన్నికల్లో గెలిపించారని విమర్శించారు. ఇంకా ఏమైనా నైతిక విలువలు ఉంటే, బెంగాల్‌లో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని మమత డిమాండ్ చేశారు. సర్‌ను స్పెషల్ ఇన్సెంటివ్ ఫర్ రూలింగ్ పార్టీ అని అభివర్ణించారు. బీజేపీకి ఎన్నికల సంఘం రక్షణ కల్పించిందని, సీఈసీని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సీఈసీ జ్ఞానేశ్వర్‌కు పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదన్నారు. సర్ ద్వారా బెంగాల్ నుంచి దాదాపు 10 శాతం.. అంటే, 79 లక్షల ఓట్లను తొలగించింది ఈసీ. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. 293 అసెంబ్లీ స్థానాలకుగాను బీజేపీ ఏకంగా 207 సీట్లు గెలిచింది. టీఎంసీ 80 సీట్లకు పరిమితమైంది.

## కేటీఆర్ హెచ్చరికతో దిగొచ్చిన రేవంత్

బుధవారం ఉదయం కేటీఆర్ ప్రెస్‌మీ ట్ పెట్టడంతో హడలిపోయిన సీఎం రేవంత్.. థర్మల్ ప్లాంట్ల వద్దకు బీఆర్ఎస్ నాయకులు వెళ్తే తమ ప్రభుత్వ బండారం బయటపడుతుందనే భయంతో విద్యుత్‌రంగం, బొగ్గు నిల్వలపై బుధవారం రాత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో నిర్వహించిన ఈ సమీక్షా సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ సంజయ్ జాజు, ఇంధన శాఖ స్పెషల్ సీఎస్ నవీన్‌మిట్టల్ తదితరులు హాజరయ్యారు. రాత్రి పది గంటల దాకా కొనసాగిన సమావేశంలో విద్యుత్ నిర్వహ ణ, బొగ్గు ఉత్పత్తిపై తన మూడేండ్ల పాల నా పాపాన్ని.. గత పదేండ్ల కేసీఆర్ సర్కార్‌కు అంటగట్టి తప్పించుకొనే ప్రయత్నం చేశారు. కానీ ఏమీపాలుపోక అధికారులపై హూంకరించారు. మీ తప్పిదాల వల్లే ఈ దుస్థితి వచ్చిందని అధికారులపై నెపం నెట్టేయజూశారు. యాదాద్రి ప్లాంట్‌లో ఉత్పత్తి ఎందుకు నిలిచిపోయిందని, పూర్తిస్థాయి లో ఎందుకు ఉత్పత్తి చేయడం లేదని అధికారులను ప్రశ్నించారు. మూడేండ్లుగా విద్యుత్ నిర్వహణ, బొగ్గు నిల్వలపై మొద్దునిద్ర నటించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. కేటీఆర్ హెచ్చరికలతో రాష్ట్రంలోని థర్మల్‌ప్లాంట్లల్లో బొగ్గు కొరత, వరుసగా విద్యుత్తు ప్లాంట్లల్లో ఉత్పత్తి నిలిచిపోవడం, కరెంట్ కోతలపై బుధవారం రాత్రి ఆరా తీశారు. సింగరేణి నుంచి జీ9 గ్రేడ్ బొగ్గు లభ్యతను అడిగి తెలుసుకున్నారు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి, భద్రాద్రి, కేటీపీఎస్ ప్లాంట్లను పూర్తిచేయడంలో నిర్లక్ష్యం చేయడం, 14 బొగ్గు బ్లాకులు మూతపడేందుకు వారే కారణమని చెప్పి తప్పించుకొనేందుకు యత్నించారు. రెండు, మూడు నెలల నుంచి విద్యుత్ ఉత్పత్తి, సరఫరాలో ఇబ్బందులు ఎదురైనా పట్టించుకోని ప్రభు త్వం సమస్య తీవ్రమైన తర్వాత నిద్రమేల్కొనడంపై విమర్శలొస్తున్నాయి.

## తెలంగాణలో 3 రోజులు భారీ వర్షాలు!

పేర్కొన్నారు.మంగళవారం రాత్రి నుంచి రాష్ట్రంలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మంతోపాటు పెద్దపల్లి, సూర్యాపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నట్టు చెప్పారు. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, నల్లగొండ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశమున్నట్టు పేర్కొన్నారు. ఇక ఈనెల 26న ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు కురిసే పరిస్థితులున్నాయని అధికారులు అంచనా వేశారు. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మోస్తరు వానలు కురువొచ్చని అంచనా వేస్తున్నారు.

# చింతపల్లి మండలంలో ఆధ్యాత్మిక జ్యోతి - తీదేడు రామాలయంలో ధ్వజస్తంభానికి సర్పంచ్ శంకుస్థాపన

**చింతపల్లి సెప్టెంబర్ 23 (నవ సంఘర్షణ న్యూస్ - రిపోర్టర్ శ్రీశైలం)**

చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బుధవారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఎంతో పురాతనమైన ఈ రామాలయంలో నూతన ధ్వజస్తంభ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ, భక్తుల జయజయధ్వానాల మధ్య సర్పంచ్ స్వయంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ధ్వజస్తంభం తయారీ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తీదేడు గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, భక్తుల సహకారంతో ఆలయ పరిసరాల సుందరీకరణ, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమణి



పాపయ్య, మద్రు శ్రీనివాస రావు, పల్లగుట్ట రాములు, సోనగంటి కృష్ణమాచారి, మొరుపోజు లక్ష్మిపతి, మొరుపోజు రాజు, మునగాల రవి, సోనగంటి అనంతచారి, మునగాల అశోక్, పంబాల చెన్నయ్య, వలమోని వెంకటయ్య, బృంగి యాదగిరి, నాగసాని ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమ్ హైట్స్ లో ఘననాతునికి ఘనమైన వీడ్కోలు

**లడ్డువేళం 33116 తో దక్కించుకున్న మీనాక్షి**

**జగిత్యాల, సెప్టెంబర్ 23 (నవ సంఘర్షణ**

జగిత్యాల పట్టణం దరూరు క్యాంప్ ప్రైమ్ హైట్స్ అపార్ట్మెంట్ మండపంలో కొలువైన విగ్నేశ్వరుని సన్నిధిలో శ్రీమాన్ జగన్మోహన ఆచార్య చే మహిళలు భక్తులు భక్తి శ్రద్దలతో నిత్యం ఉదయం, సాయంత్రం ఘనంగా పూజలు నిర్వహించారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఘననాతునికి రోజుక్క తీరు అలంకరణ లతో విశేష పూజలు నిర్వహిస్తు 9 రోజుల అనంతరం ఉద్వాసన పూజ కార్యక్రమం నిర్వహించి, అనంతరం లడ్డు వేలం వేయగా 33116 రూపాయలకు అపార్ట్మెంట్ లోని కుమారి మీనాక్షి దక్కించుకుంది

ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. విఘ్నాలను తొలగించే వినాయకుడిని నవరాత్రులలో పూజించడం వల్ల సకల శుభాలు అందరికి కలగాలి అని కోరారు. మహిళలు కుంకుమతో అమ్మవారి స్వరూపంగా భావించి గణపతిని అర్చించడం వల్ల సౌభాగ్యం, సంతాన సౌఖ్యం, కుటుంబంలో ఐశ్వర్యం,



సుఖశాంతులు వెల్లివిరుస్తాయని నమ్మకం. వినాయకుడికి ఎరుపు రంగు కుంకుమ అత్యంత ప్రీతికరమైనది. కుంకుమార్చన, వివిధ రకాల నైవేద్యం లతో ఘననాతునికి సమర్పించి కోరిన కోర్కెలు నెరవేరాలి కుటుంబసభ్యులు అందరు విఙ్ఞాలను తొలిగించే గణనా తుని చల్లని చూపుతో ఆయురారోగ్యాలతో ఉండాలి భక్తుల విశ్వాసం తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలం తో లడ్డు స్వీకరించిన కుటుంబ సభ్యులను కమిటీ సభ్యులు సాల్వతో ఘనంగా సన్మానం చేసి ఘననాతుని లడ్డు ప్రసాదాన్ని అప్పగించి ఆశీర్వదించారు .అనంతరం డాక్టర్ హైమ అభిషేక్ కుటుంబ సభ్యులచే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో కుటుంబ సమేతంగా అందరు పాల్గొని అన్నప్రాసదాన్ని స్వీకరించారు. వేడుకల్లో భాగంగా ప్రైమ్ హైట్స్ కుటుంబ సభ్యులు పిల్లలు అత్యంత ఘనంగా నృత్యలు చేస్తూ విగ్నేశ్వరినికి వీడ్కోలు పలికారు. ఘన నాథుని ప్రత్యేక పూజ కార్యక్రమాలలో వార్డు కౌన్సిలర్ ప్రశాంత్ రావు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమ్ హైట్స్ అధ్యక్షులు బ్రాహ్మండాబేరి నరేష్, ఉపాధ్యక్షులు మేనేని రవీందర్ రావు, కార్యదర్శి శంకర్, మల్లికార్జున్, క్యాషియర్ చీటి భూపాల్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వరుణ్ కుమార్, కోటేశ్వర్ రావు,రామాంజనేయులు, సురేష్ రావు, రాజా గౌడ్, తిరుపతి,సదానందం,రాధా కృష్ణ, రాజా గంగారాం, సతీష్, గంగాధర్, సతీష్ రావు, రాజేశ్వర్ రావు, ప్రకాష్ రెడ్డి, రవికృష్ణ మహిళలు, ఉమా,గీత,పద్మావతి,రజిత, శైలజ, సుజాత , లత,వాజ్ర, లహరి,సంధ్యా, అనూష, సమతా, షాలిని, రాధికా, చంద్రకళ,వైష్ణవి, అర్చన, అక్షిత, దిక్షిత, కీర్తిశ్రీ, దీప్తిశ్రీ, సహస్ర, ఆరాధ్య, ఆరాధ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వద్దు.. పర్యావరణం ముద్దు




**రాయికల్, సెప్టెంబర్ 23 (నవ సంఘర్షణ**

రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గ్రామ పెద్దలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించి, హోటళ్లలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఈ సందర్భంగా హోటళ్లకు ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయంగా ఆరు గాజు బాటిళ్లను అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ కమిటీ వ్యవస్థాపకులు సామల్ల లావణ్య వేణు, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, రొట్టె శ్రీధర్, కనపర్తి శ్రీనివాస్, మండలోజీ శ్రీనివాస్, చౌడారపు రాజు, ఎద్దండి నరేష్ మరియు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల వార్షికోత్సవ సభను విజయవంతం చేయండి

**మంథని,సెప్టెంబర్ 23 (నవ సంఘర్షణ**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈనెల 27 ఆదివారం యాదాద్రిలో జరిగే 9వ తెలంగాణ ఉద్యమకారుల వార్షికోత్సవ సభకు మంథని నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారులు తరలి రావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయ్ కుమార్, మంథని నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మంథని సాయి కుమార్, ముత్తారం మండల శాఖ అధ్యక్షుడు బండారి సుధాకర్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరడమే లక్ష్యంగా జరుగుతున్న ఈ వార్షికోత్సవ సభకు ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారుడు సభకు వచ్చేటప్పుడు ఉద్యమ కాలంలో చేసిన కార్యక్రమాలకు సంబంధించిన ఉద్యమ డాటా తెచ్చుకోవాలని ఆయన గుర్తు చేశారు. లక్ష్మీ నరసింహస్వామి ఆలయం జిట్టా బాలకృష్ణారెడ్డి యాదగిరిగుట్ట ప్రాంగణంలో ఉదయం 11 గంటలకు సభా ప్రారంభమవుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు..

# గణేశ్ మండప నిర్వాహకులకు డీజే బాక్స్‌లు బహుకరణ




**ముత్తారం, సెప్టెంబర్ 23 (నవ సంఘర్షణ**

ముత్తారం మండల కేంద్రంలోని కుమ్మరిపల్లె గ్రామ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన గణేశ్ మండపానికి మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్‌మోహన్‌రావు 10,000, ముత్తారం మాజీ సర్పంచ్ తాటిపాముల వకుళారాణి, శంకర్ దంపతులు 10,000 మొత్తం 20,000 ఆర్థిక సహాయం అందజేశారు. గణేశ్ మండపం వద్దకు డీజే బాక్స్ ల కోసం నగదును అందజేశారు. గణేశ్ ఉత్సవాల నిర్వహణకు తమకు ఆర్థిక సహాయం అందించిన మాజీ జెడ్పీటీసీ జగన్‌మోహన్‌రావు, మాజీ సర్పంచ్ తాటిపాముల వకుళారాణి, శంకర్ దంపతులకు యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలిచి ఉత్సవాల నిర్వహణకు సహకరించడం సంతోషంగా ఉందన్నారు. అందరి సహకారంతో గణేశ్ ఉత్సవాలను ఘనంగా భక్తి, శ్రద్ధలతో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల వార్డ్ సభ్యులు, ఫోరం అధ్యక్షులు కుక్కల చంద్రమౌళి పలువురు పాల్గొన్నారు..

# నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం

**ముత్తారం, సెప్టెంబర్ 23 (నవ సంఘర్షణ**



దర్యాపూర్ గ్రామ ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ దర్యాపూర్ గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్యాపూర్ సర్పంచ్ రాపెల్లి రాజయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు..

# గోకుల్ నగర్ మట్టి గణపతి లడ్డూ వేలంలో రికార్డు

**-రూ.50,516లకు లడ్డూ వేలం..**

**- లక్కీడ్రా విజేతలకు బహుమతుల అందజేత**




**రామగిరి, సెప్టెంబర్ 23 (నవ సంఘర్షణ**

కల్వచర్ల: గోకుల్ నగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మట్టి గణపతి ఉత్సవాల్లో భాగంగా లడ్డూ వేలం పాట, కలశం వేలం పాట, లక్కీ డ్రా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మట్టి గణపతి లడ్డూ వేలం పాటలో రూ.50,516లకు గోకుల్ నగర్ యూత్ దక్కించుకున్నారు. కలశం వేలం పాటలో రూ.20,016లకు బుట్టి రాజయ్య దక్కించుకున్నారు. అనంతరం నిర్వహించిన లక్కీ డ్రాలో ఐదుగురు విజేతలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. ఎలక్ట్రికల్ స్కూటీని టోకెన్ నంబర్ 634తో శ్రీమాత ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌కు చెందిన విరవేన శ్రీనివాస్, కల్వచర్ల గెలుచుకున్నారు. సైకిల్‌ను టోకెన్ నంబర్ 362తో మారుతి నగర్‌కు చెందిన సావా సాకేత్ గెలుచుకున్నారు. మిక్సర్ గ్రైండర్‌ను టోకెన్ నంబర్ 256తో రత్నాపూర్ గ్రామానికి చెందిన జక్కుల కొమరయ్య, ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్‌ను టోకెన్ నంబర్ 13తో గోకుల్ నగర్, కల్వచర్లకు చెందిన మేకల సరోజన, టేబుల్ ఫ్యాన్‌ను టోకెన్ నంబర్ 153తో పాతబస్తీ, కల్వచర్లకు చెందిన గడ్డం అక్షిత్ గెలుచుకున్నారు. లక్కీ డ్రా విజేతలకు గోకుల్ నగర్ యాదవ సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. మట్టి గణనాథుని ఆశీస్సులు విజేతలు, వారి కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. మట్టి గణపతి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు సహకరిస్తున్న భక్తులు, యువత, గ్రామ ప్రజలకు యాదవ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్-టీ సెల్ థెరపీతో లింఫోమా లబాధితురాలికి కొత్త ఆశ



**హైదరాబాద్,సెప్టెంబర్ 23 (నవ సంఘర్షణ**

కీమోథెరపీ పూర్తయిన రెండు నెలల్లోనే లింఫోమా తిరగబెట్టిన 50 ఏళ్ల మహిళకు బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్స్‌లో కార్-టీ సెల్ థెరపీ అందించారు. డిఫ్యూస్ లార్జ్ బీ-సెల్ లింఫోమాతో బాధపడుతున్న ఆమెకు డా.సాద్విక్ రఘురామ్ వై, డైరెక్టర్-మెడికల్ ఆంకాలజీ, హీమటో-ఆంకాలజీ నేతృత్వంలోని వైద్య బృందం చికిత్స అందించగా, ప్రస్తుతం సానుకూల స్పందన కనిపిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. రోగి రక్తంలోని టీ-కణాలను సేకరించి జన్యుపరంగా మార్పులు చేసి తిరిగి శరీరంలోకి ప్రవేశపెట్టారు. చికిత్స అనంతరం సైటోకైన్ రిలీజ్ సిండ్రోమ్, నాడీ సంబంధిత దుష్ప్రభావాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం స్థిరంగా ఉందని తెలిపారు. కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ జెడ్‌సీఓఓ అభినవ్ జోషి మాట్లాడుతూ క్లిష్టమైన క్యాన్సర్లకు అత్యాధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడంలో ఇది కీలక ముందడుగని పేర్కొన్నారు.

# ఇనార్బిట్ మాల్ సైబరాబాద్‌లో 'మాచా ల్యాండ్'




**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (నవ సంఘర్షణ**

మాచా, వెల్‌నెస్, ఫిట్‌నెస్, హెల్తీ ఫుడ్, అథ్లీజర్, మ్యూజిక్‌ను ఒకే వేదికపైకి తీసుకొచ్చే 'ది మాచా సోషల్ : మాచా ల్యాండ్' రెండు రోజుల లైఫ్‌స్టైల్ ఫెస్టివల్ సెప్టెంబర్ 26, 27 తేదీల్లో ఇనార్బిట్ మాల్ సైబరాబాద్‌లో జరగనుందని నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో 'మాచా సమెలియర్ ఎక్స్‌పీరియన్స్', గైడెడ్ టేస్టింగ్స్, లైవ్ మాచా ప్రిపరేషన్, 'మాచా డిస్కవరీ యాక్టివిటీ షీట్', కప్ డిజైనింగ్, 'మాచా టోట్ బ్యాగ్ పెయింటింగ్' వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఫిట్‌నెస్, క్రియేటివ్ యాక్టివిటీస్, సంగీతంతో పాటు కుటుంబాలు, పిల్లలు, వెల్‌నెస్ ఔత్సాహికులను ఆకట్టుకునేలా ఫెస్టివల్‌ను రూపొందించినట్లు

## సంపాదకీయం

# ఫార్మాడ్రగ్స్ మత్తులో యువత



దేశం లోని అనేక రాష్ట్రాల్లో యువత హెరాయిన్ అనే మత్తు పదార్థానికి బానిసలవుతున్నారు. మార్ఫిన్, కోడైన్, ఆక్సికోడోన్, ఫెంటానిల్, హెరాయిన్ అనేవి ఓపియాయిడ్లు. ఇవి మెదడు, నాడీ వ్యవస్థపై ప్రధానంగా నొప్పి తగ్గించడానికి వినియోగిస్తారు. వైద్యపరంగా సరైన మోతాదులో వీటిని వినియోగిస్తే నొప్పి నియంత్రణలో సహాయపడతాయి. వీటిని వ్యసనంగా చేసుకుని ఎక్కువ మోతాదులో వాడితే లేదా తప్పుగా వాడితే నిద్రమత్తు, మలబద్ధకం, శ్వాస నెమ్మదించడం, క్రమంగా ప్రాణాంకతం కావచ్చు. జనాభా శాతంతో చూస్తే ఒపియాయిడ్ సమస్య మిజోరం, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, మణిపూర్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. పదేళ్ల వయసు నుంచి 75 ఏళ్ల వృద్ధుల వరకు దాదాపు 2% మంది హెరాయిన్‌ను అత్యధికంగా వినియోగిస్తున్నారని 2018 నాటి సర్వేలో బయటపడింది. అలాగే పాఠశాల విద్యార్థుల్లో వీటి వినియోగం 2.8 శాతంగా నమోదైంది. హెరాయిన్‌కు బానిసైన యువతలో చదువు, ఉద్యోగం, సామాజిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం ఉంటోంది. శారీరక, మానసిక ఆరోగ్యం బాగా దెబ్బతింటోంది. డ్రగ్స్ అక్రమ రవాణాలో అగ్రస్థానంలో ఉన్న పంజాబ్‌లో ప్రస్తుతం హెరాయిన్ లభ్యత బాగా తగ్గిపోవడంతో దాని స్థానంలో ఫార్మాస్యూటికల్ డ్రగ్స్ వినియోగం యువతలో పెరిగింది. ఈ ఫార్మాస్యూటికల్ మత్తు పదార్థాలు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద మొత్తంలో పంజాబ్ లోకి వస్తుండడం వీటిని నివారించడం పోలీస్‌లకు పెద్ద సవాలుగా మారింది. ఈ ఫార్మాడ్రగ్స్‌లో ఎక్కువ భాగం పంజాబ్‌లో తయారు కావడం లేదు. ఇవి హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీల్లో తయారవుతున్నాయి. ఈ రాష్ట్రాలకు సంబంధించిన మత్తుమందుల్లో 11.54 లక్షల ఫార్మాస్యూటికల్ మాత్రలు, కాప్సూల్స్‌ను గత సంవత్సరం నుంచి స్వాధీనం చేసుకున్నారు. పంజాబ్‌లో అందుబాటులో ఉన్న ఈ డ్రగ్స్ లో సుమారు 80% ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్నాయని అంచనా. ఇది గతంలో ఉన్న పరిస్థితికి పూర్తి విరుద్ధం. అప్పట్లో పంజాబ్ లోకి అక్రమంగా వచ్చే డ్రగ్స్‌లో సుమారు 80 శాతం పాకిస్థాన్ సరిహద్దు అవతలి నుంచి అక్రమ రవాణా అయ్యేవి. 2024లో పంజాబ్‌లో పెద్ద మొత్తంలో మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నారు. 2024 తొలి ఆరు నెలల్లోనే 215 కిలోల హెరాయిన్ స్వాధీనం అయింది ఇప్పుడు కొత్త ధోరణి పంజాబ్‌లో కనిపిస్తోంది. ఫార్మా ఔషధాల దుర్వినియోగం ఎక్కువైంది. ఇప్పుడు ఫార్మాడ్రగ్స్ ఉత్పత్తి అయ్యే రాష్ట్రాలు, వాటిని ఇతర ప్రాంతాలకు తరలించే మార్గం లోని రాష్ట్రాలు కలిసి డ్రగ్స్ తయారీదారులు, పంపిణీదారులు, అలాగే వ్యవస్థీకృతంగా పనిచేస్తున్న డ్రగ్ నెట్‌వర్క్‌లపై సమన్వయంతో చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడింది. డ్రగ్స్ తయారీ యూనిట్ల నియంత్రణ, విక్రయం, కొనుగోలు, రవాణా వీటిన్నిటినీ పర్యవేక్షించడం, అవి పంజాబ్‌కు అక్రమంగా మళ్లించబడకుండా నిరోధించడం తదితర కార్యకలాపాల నివారణకు పాకిస్థాన్ సరిహద్దు నుంచి డ్రోన్ల ద్వారా మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి బిఎస్‌ఎఫ్, పోలీస్ దళాలు బహుళ స్థాయి చర్యలు చేపట్టారు. ఈ చర్యల ఫలితంగా పంజాబ్‌లో వీధుల్లోనే విచ్చలవిడిగా లభించే హెరాయిన్‌ను అడ్డుకోగలిగారు. దీంతో పంజాబ్ యువతకు హెరాయిన్ లభ్యంకాక, మత్తు కలిగించే ఫార్మాడ్రగ్స్ వాడటం ప్రారంభమైంది. సెప్టెంబర్ 3న మొబైల్ డ్రోన్ గుర్తింపు వేదిక అయిన 'డ్రోన్ సెన్స్ డి 200 ప్రో'కు చెందిన మూడు యూనిట్లు సరిహద్దు జిల్లాల్లోని వ్యూహాత్మక ప్రాంతాల్లో ఏర్పాటయ్యాయి. డ్రగ్స్‌ను అక్రమంగా రవాణా చేసే డ్రోన్లకు సంబంధించిన కార్యకలాపాలను గుర్తించి, వాటి ఖచ్చితమైన స్థానాన్ని, డ్రోన్లు ఎక్కడైతే డ్రగ్స్‌ను విడిచిపెడతాయో కనుక్కోగలగడం ఈ డ్రోన్‌సెన్స్ డి 200 ప్రో వ్యవస్థ లక్షం. దీని ద్వారా భద్రతా సిబ్బంది సకాలంలో అక్కడకు చేరుకుని చర్యలు తీసుకోగలుగుతుంది. ఈ చర్యల కోసం 52 డ్రోన్ రెస్పాన్స్ టీమ్స్ (డిఆర్‌టిఎస్) ఏర్పాటయ్యాయి. వీటిలో 147 మంది పోలీస్ సిబ్బంది ఉంటారు. ఈ బృందాలు బిఎస్‌ఎఫ్‌తో కలిసి పనిచేస్తాయి. డ్రోన్ల డ్రగ్స్ రవాణా సంబంధమైన హెచ్చరికలు వచ్చిన వెంటనే ఈ బృందాలు స్పందించి డ్రోన్లు ఎక్కడైతే డ్రగ్స్‌ను జారవిడిచాయో అక్కడకు వెళ్లి నిఘా ఉంటాయి. ఆ ప్రదేశాల్లో గస్తీ కాసి, డ్రగ్స్‌ను తీసుకెళ్లడానికి వచ్చిన వారిని పట్టుకుంటాయి. ఈమేరకు పోలీసులు మొత్తం 9 యాంటీ డ్రోన్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. వీటిలో 3 'బాజ్'యాంటీడ్రోన్ వ్యవస్థలు. గత సంవత్సరం ఆగస్టు నుంచి అమృత్‌సర్, తరన్ తారన్, ఫిరోజ్‌పూర్ ప్రాంతాల్లో ఇవి పనిచేస్తున్నాయి. ఇవి డ్రగ్స్ రవాణా డ్రోన్ల కదలికలను ముందుగానే పసికట్టి వాటి కమ్యూనికేషన్‌ను స్తంభింప చేస్తాయి. అలాగే సరిహద్దు ప్రాంతాల్లో విలేజీ డిఫెన్స్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలే పోలీసులకు కళ్లు, చెవులుగా పనిచేస్తాయి. 'యుద్ధ్ నషా విరుద్ధ్ (మాదకద్రవ్యాల వ్యతిరేక) ప్రచారం ద్వారా 2025 మార్చి 1నుంచి డ్రగ్స్ అక్రమ రవాణాదారులైన దాదాపు 80,000 మందిని అరెస్ట్ చేశారు. డ్రగ్ నెట్‌వర్క్‌ల ఆర్థిక పునాదులను దెబ్బతీయడానికి ఆర్థిక ఆంక్షలతో కూడిన చర్యలను తీసుకుంటున్నారు. డ్రగ్స్ ఉత్పత్తికి, అక్రమ రవాణాకు పాల్పడిన వారికి సంబంధించిన రూ. 336 కోట్లకు పైగా ఆస్తులను స్తంభింప చేశారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా సమాచారం ఎవరైనా తెలియజేసినా, వాటి ఆచూకీ చెప్పగలిగినా అలాంటి వారికి రివార్డు పాలసీని అమలు చేస్తున్నారు. డ్రగ్స్ రవాణా డ్రోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నందుకు రూ. 25,000 నగదు బహుమతిని అందిస్తున్నారు.ు

# రైతు భరోసాకు డ్రోన్ టెక్నాలజీ

వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం వేగం పుంజుకుంటోంది. పంటలకు పురుగు మందులు, ద్రవ ఎరువుల పిచికారీతోపాటు పంటల పర్యవేక్షణ, వ్యవసాయ సేవలను వేగంగా అందించడంలో డ్రోన్ల వినియోగం విస్తరిస్తోంది. రైతులకు డ్రోన్ సేవలు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు గ్రామీణ మహిళలు, యువతకు కొత్త ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోంది. కేంద్ర వ్యవసాయ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, కిసాన్ డ్రోన్ల ప్రోత్సాహానికి ఇప్పటివరకు రూ. 141.39 కోట్లు విడుదలయ్యాయి. రైతులకు 527 డ్రోన్లు అందించడంతోపాటు 1,595 డ్రోన్ కస్టమ్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. రైతుల పొలాల్లో 27,099 డ్రోన్ ప్రదర్శనలు నిర్వహించి, సుమారు 30.23 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ప్రదర్శనలు చేపట్టగా, 3.51లక్షల మంది రైతులు వాటి ద్వారా లబ్ధి పొందారు. డ్రోన్ వినియోగానికి సంబంధించి 287 మంది డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇచ్చినట్లు కేంద్రం తెలిపింది. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ వినియోగానికి పరిశోధన, ప్రయోగాల ద్వారా పునాది పడింది.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంనకు 2021లో డి జిసిఎ అనుమతులు లభించడంతో పంట రక్షణ, పురుగు మందుల పిచికారీ, తెగుళ్లు, వ్యాధుల గుర్తింపుపై డ్రోన్లతో పరిశోధనలు జరిగాయి. 2022లో వరి పంటలో డ్రోన్ ఆధారిత పిచికారీకి ప్రామాణిక విధానం రూపొందించగా, అనంతరం వరి, పత్తి, కంది, వేరుశెనగ, సోయాబీన్, నువ్వులు, కుసుమ వంటి ఏడు పంటలకు పంట –నిర్దిష్ట డ్రోన్ పిచికారీ విధానాలు అభివృద్ధి చేసినట్లు రిచ్ నివేదిక పేర్కొంది. అలాగే తెలంగాణ ప్రభుత్వం, పిజెటిఎస్ఎయు, రిచ్, అగ్రిటెక్ స్టార్టప్‌ల భాగస్వామ్యంతో ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను పొలాల్లో పరీక్షించే కార్యక్రమాలు చేపట్టాయి. డ్రోన్ టెక్నాలజీతో పాటు పంట పర్యవేక్షణ, నీటి నిర్వహణ, పోషక యాజమాన్యం వంటి అంశాల్లోనూ సాంకేతిక పరిష్కారాలను పరీక్షించారు. ఈ చర్యల ద్వారా తెలంగాణలో డ్రోన్ ఆధారిత వ్యవసాయానికి పరిశోధన, సాంకేతిక అభివృద్ధి, ప్రయోగాల స్థాయిలో



పునాది ఏర్పడింది. భవిష్యత్తులో ఈ సాంకేతికతను రైతులకు మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడం వ్యవసాయ యాంత్రీకరణలో కీలకంగా మారనుంది. డ్రోన్ టెక్నాలజీని గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతతో అనుసంధానించేందుకు 'నమో డ్రోన్ దీదీ' పథకాన్ని కేంద్రం అమలు చేస్తోంది. 202324 నుంచి 2025–26 వరకు అమలయ్యే ఈ పథకానికి రూ. 1,261కోట్ల కేటాయింపుతో ఎంపిక చేసిన మహిళా స్వయం సహాయక సంఘాలకు 15,000 డ్రోన్లు అందించాలన్నది లక్ష్యం. ఈ సంఘాలు రైతులకు అద్దె ప్రాతిపదికన డ్రోన్ సేవలను అందించేలా పథకాన్ని రూపొందించారు.

ఈ పథకం కింద డ్రోన్ ఖర్చులో 80% వరకు, గరిష్ఠంగా రూ. 8 లక్షల వరకు కేంద్ర ఆర్థిక సహాయం అందుతోంది. డ్రోన్‌తోపాటు స్ప్రే అసెంబ్లీ, అదనపు బ్యాటరీలు, నిర్వహణ, బీమా, డ్రోన్ పైలట్, సహాయకుడి శిక్షణ వంటి సదుపాయాలను ప్యాకేజీలో చేర్చారు. 2026 జనవరి నాటికి ప్రధాన ఎరువుల కంపెనీలు స్వయం సహాయక సంఘాలకు 1,094 డ్రోన్లు పంపిణీ చేయగా, అందులో 500 డ్రోన్లు నమో డ్రోన్ దీదీ పథకం కింద పంపిణీ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. వీటి నిర్వహణకు ఎంపికైన మహిళలకు డిజిసిఎ అనుమతించిన శిక్షణ సంస్థల్లో డ్రోన్ పైలట్ శిక్షణ ఇచ్చారు. తెలంగాణలోనూ ఈ కార్యక్రమానికి ప్రాధాన్యం లభిస్తోంది. కేంద్రం వెల్లడించిన రాష్ట్రాల వారీ వివరాల ప్రకారం, నమో డ్రోన్ దీదీ పథకం కింద పంపిణీ చేసిన తొలి 500 డ్రోన్లలో తెలంగాణకు చెందిన 72 మహిళా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా కస్టమ్ హైరింగ్ సెంటర్లు, గ్రామస్థాయి వ్యవసాయ యంత్రాల బ్యాంకులతోపాటు కిసాన్ డ్రోన్ల ప్రదర్శనలు, కొనుగోలు, డ్రోన్ కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటుకు కూడా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. పంటలపై రసాయనాల పిచికారీ నుంచి పంట పర్యవేక్షణ వరకు డ్రోన్ల వినియోగం విస్తరిస్తున్న నేపథ్యంలో, భవిష్యత్తులో వ్యవసాయంలో డిజిటల్ సాంకేతికతకు మరింత ప్రాధాన్యం పెరిగే అవకాశం ఉంది. రైతులకు డ్రోన్ సేవలు సులభంగా, తక్కువ ఖర్చుతో అందుబాటులోకి వస్తే వ్యవసాయ యాంత్రీకరణకు మరింత ఊతం లభించే అవకాశముంది.

# మళ్లీ తెరపైకి ఉమ్మడి పౌరస్మృతి



జనసంఘ్ 1957, 1962 ఎన్నికల ప్రణాళిక లు హిందూ కోడ్ చట్టాన్ని రద్దు చేయాలని కోరాయి. కానీ ఉమ్మడి పౌర స్మృతి గురించి ప్రస్తావించలేదు. ఈ డిమాండ్ 1967 ప్రణాళికలో కనిపించినప్పటికీ, 1971 లో మాయమైంది. 1980లో వచ్చిన బిజెపి తొలి ఎన్నికల ప్రణాళికలో కూడా దీని గురించి ఏమీ పేర్కొనలేదు. అటల్ బిహారీ వాజ్‌పేయి పార్టీ అధ్యక్షుడిగా ఉన్న 1984లో కూడా పరిస్థితి అలాగే ఉంది. కానీ ఎనభైల మధ్యలో ఎల్‌కె అద్వానీ నాయకత్వంలోని పార్టీ మూడు అంశాలను ప్రధాన ఎజెండాగా తీసుకుంది: యుసిసి, ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం. 1985 నాటి షా బానో కేసు సమయంలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కలిసి యుసిసిని తమ ప్రధాన డిమాండ్లలో ఒకటిగా మార్చుకున్నాయి. ప్రజలలో ఏదైనా అంశంపై ప్రభుత్వం ప్రతికూలత ఎదుర్కొంటున్న సమయంలో ఆ అంశాన్ని పరిష్కరించే ప్రయత్నం చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు భావోద్వేగం కలిగించే మరో అంశాన్ని తెరపైకి తీసుకు రావడం రాజకీయ నాయకులకు పరిపాటిగా మారింది. ముఖ్యంగా ఈ విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు విధానపరంగా ఎటువంటి చొరవ చూపించలేక, భావోద్వేగ అంశాలతో ప్రజలలో కలకలం సృష్టించి పబ్బం గడుపుకోవడంలో ఆరితేరింది. జులై 20న ఢిల్లీలో విద్యార్థులు, యువకులపై ఢిల్లీ పోలీసులు అమానుషంగా విరుచుకుపడిన సంఘటన మొత్తం దేశ ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంటే, హోంమంత్రిగా కనీసం పార్లమెంట్ ముందుకు వచ్చి అసలేమీ జరిగిందో చెప్పే సాహసం చేయలేకపోయిన అమిత్ షా పార్లమెంట్ ముగియగానే బిజెపితోపాటు ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల్లో 2029లోపు ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి) అమలు చేసి తీరుతామని ప్రకటించారు. దేశంలో 21 రాష్ట్రాల్లో బిజెపి, ఎన్‌డిఎ పాలన నడుస్తోందని, ఈ రాష్ట్రాల్లో 2029లోపు యుసిసిని అమలు చేస్తామని తెలిపారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో యుసిసి అమలు దిశగా చర్యలు తీసుకున్నామని, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోపు మిగతా రాష్ట్రాల్లోనూ యుసిసిని అమలు చేస్తామని చెప్పారు. రామమందిర నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దు తర్వాత, కేంద్రంలో వరుసగా మూడవసారి అధికారంలో ఉన్న బిజెపి, తన మూడవ దీర్ఘకాలిక వాగ్దానాన్ని అసంపూర్తిగా వదిలివేయడానికి ఇష్టపడకపోవచ్చు. అయితే, ఈ విషయమై పార్లమెంట్‌లో ఓ చట్టం తీసుకొచ్చి, దేశవ్యాప్తంగా అమలు చేసే ప్రయత్నం చేయకుండా ఒక్కొక్క రాష్ట్రంలో చట్టాలు తీసుకు రావడం భావోద్వేగంగా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నమే గాని చిత్తశుద్ధి ఉందని చెప్పలేము. దేశ ప్రజలు అందరికీ ఒకే రకమైన చట్టం ఉండాలనడంలో అభ్యంతరం లేదు. అయితే, పలు అంశాలను పరిగణనలోకి తీసుకొని, కొన్ని ప్రాంతాలకు లేదా వర్గాలకు కొన్ని మినహాయింపులు ఇవ్వక తప్పదు. నేడు ఉమ్మడి పౌరస్మృతిని డిమాండ్ చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు సైతం 1985 తర్వాతనే ఈ విషయమై ఒత్తిడి తెస్తున్నారు గాని, అంతకు ముందు లేదని గ్రహించాలి. గురుజీగా పేరొందిన రెండవ ఆర్‌ఎస్‌ఎస్ సర్‌సంఘచాలక్, ఎం. ఎస్. గోల్వాల్కర్, వాస్తవానికి 1972లోనే 'భిన్నత్వంలో ఏకత్వం' కోసం వాదిస్తూ ఈ విషయమై తన అభ్యంతరాలను వ్యక్తం చేశారు. 'ఆర్గనైజర్' వారపత్రికలో ప్రచురితమైన, ఆగస్టు 1972 నాటి గోల్వాల్కర్ ఇంటర్వ్యూలో జాతీయతా స్ఫూర్తిని పెంపొందించడానికి యుసిసి తప్పనిసరిగా ఉండాలా? అనే ప్రశ్నకు సమాధానమిస్తూ గోల్వాల్కర్ ఇలా చెప్పారు: లేదు. ఈ సమాధానం మీకు, ఇతరులకు ఆశ్చర్యం కలిగించవచ్చు. కానీ నా అభిప్రాయం ఇది.. భారతదేశం ఎల్లప్పుడూ వైవిధ్యాన్ని ప్రోత్సహించింది. అయినప్పటికీ, మనం శతాబ్దాలుగా బలమైన, ఐక్యదేశంగా ఉన్నాం. ఐక్యతకు మనకు కావాల్సింది సౌహార్దం, ఏకరూపత కాదు. ముస్లింలలో బహుభార్యత్వం గురించిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆయన ఇలా పేర్కొన్నారు: యాంత్రికంగా (సివిల్ కోడ్‌ను) ఏకీకృతం చేసే ప్రయత్నాలు సరికావు. ముస్లింలు తమ (వ్యక్తిగత) చట్టాన్ని తమ పద్ధతిలో రూపొందించుకోనివ్వండి. బహుభార్యత్వం తమకు మంచిది కాదనే నిర్ధారణకు వారు వచ్చిన రోజు నేను సంతోషిస్తాను. కానీ నా అభిప్రాయాలను వారిపై బలవంతంగా రుద్దాలని నేను కోరుకోను.. విభిన్న జీవన విధానాల వైవిధ్యాన్ని పరిరక్షించడానికి నేను అనుకూలంగా ఉన్నాను. యుసిసిపై సంఘ్ పరివార్ కఠిన వైఖరి ఆ తర్వాత, ప్రధానంగా 1980ల మధ్యలో షా బానో కేసు తర్వాత, బిజెపి పాగా వేయడానికి ప్రయత్నిస్తున్న సమయంలో రూపుదిద్దుకుంది. సాంప్రదాయ హిందూ వ్యక్తిగత చట్టాలను క్రోడీకరించడం, ఏకీకృతం చేయడం, ఆధునీకరించడం లక్ష్యంగా తెచ్చిన 'హిందూ కోడ్ బిల్లు' విషయానికి వస్తే, 1955 ఏప్రిల్ 15న దీనిపై వ్యతిరేకత బలపడింది. అప్పుడు జనసంఘ్ కేంద్ర కార్యవర్గ కమిటీ, 'ప్రజల నుండి ఎటువంటి ఆదేశం (మాండేట్) తీసుకోకుండా, ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా' ఈ చర్యను తీసుకున్నారని పేర్కొంటూ తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేసింది. జనసంఘ్ 1957, 1962 ఎన్నికల ప్రణాళికలు హిందూ కోడ్ చట్టాన్ని రద్దు చేయాలని కోరాయి. కానీ ఉమ్మడి పౌర స్మృతి గురించి ప్రస్తావించలేదు. ఈ డిమాండ్ 1967 ప్రణాళికలో కనిపించినప్పటికీ, 1971 లో మాయమైంది. 1980లో వచ్చిన బిజెపి తొలి ఎన్నికల ప్రణాళికలో కూడా దీని గురించి ఏమీ పేర్కొనలేదు. అటల్ బిహారీ వాజ్‌పేయి పార్టీ అధ్యక్షుడిగా ఉన్న 1984లో కూడా పరిస్థితి అలాగే ఉంది. కానీ ఎనభైల మధ్యలో ఎల్‌కె అద్వానీ నాయకత్వంలోని పార్టీ మూడు అంశాలను ప్రధాన ఎజెండాగా తీసుకుంది: యుసిసి, ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం. 1985 నాటి షా బానో కేసు సమయంలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కలిసి యుసిసిని తమ ప్రధాన డిమాండ్లలో ఒకటిగా మార్చుకున్నాయి. 1987లో వాజ్‌పేయి స్థానంలో అద్వానీ బిజెపి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత 1989 బిజెపి ఎన్నికల ప్రణాళిక, వ్యక్తిగత చట్టాలను పరిశీలించడానికి, ఏకాభిప్రాయం ద్వారా యుసిసి ముసాయిదాను రూపొందించడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. 1991లో 'ఉమ్మడి పౌర చట్టాన్ని రూపొందించడానికి' లా కమిషన్ అధ్యయనం చేయాలని ప్రతిపాదించింది. బిజెపి 1996 ఎన్నికల ప్రణాళిక 'మేము ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తాము' అని హామీ ఇచ్చింది. కనీస వివాహ వయస్సు, బహుభార్యత్వం, బహుభర్తృత్వం, వారసత్వం, చట్టబద్ధమైన వివాహ వయస్సు వంటి అంశాలు విభేదాలకు కారణమయ్యాయి ఇవి తెగ, ప్రాంతం, రాష్ట్రాల వారీగా మారుతూ ఉండే షెడ్యూల్ తెగల గుర్తింపులను నిర్వచించే విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి. అందుకనే ఈ విషయంలో తొందరపాటు తగదు. మహిళలు, క్వియర్, ట్రాన్స్‌జెండర్ ప్రజలు, ఆదివాసీ వర్గాలు, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని సామాజిక వర్గాలకు చెందిన ఇతర ప్రభావిత సమూహాలతో తగిన, పారదర్శక, సమ్మిళిత సంప్రదింపులు జరపకుండా రూపొందిస్తున్న లేదా ప్రతిపాదిస్తున్న రాష్ట్ర స్థాయి ఏకరీతి పౌర స్మృతులను అఖిల భారత ఫెమినిస్ట్ అలయన్స్ (అలిఫా) తిరస్కరించింది. 'లింగ సమానత్వం' అనే వాదనకు విరుద్ధంగా, ఈ స్మృతులు మహిళలకు రక్షణ గానీ, న్యాయం గానీ కల్పించకుండా, నిఘా ద్వారా ప్రభుత్వ అధికారాలను ఏకపక్షంగా పెంచుతాయని, వ్యక్తుల గోప్యతపై కఠినమైన ఆంక్షలను విధిస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభావిత వర్గాల వారి అన్ని రాజ్యాంగ హక్కులు పూర్తిగా పరిరక్షించబడతాయని, వారితో విస్తృత సంప్రదింపులు జరుగుతాయని నిర్ధారించుకోకుండా, వీటిని అమలు చేయడానికి లేదా విధించడానికి తొందరపడటం శ్రేయస్కారం కాబోదు.

# మట్టి వినాయకుల ను పూజిద్దాం....
# పర్యావరణం ను పరిరక్షిద్దాం ..

**- పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.**

రంగారెడ్డి జిల్లా , సెప్టెంబర్ 23
నవ సంఘర్షణ

మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృ శ్రీ నగర్ కాలనీ లో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్ , నార్నె శ్రీనివాస రావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ..!శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, మీ జీవితంలోని సకల విఘ్నాలను తొలగించి, విజయాలను అందించాలని, సమస్త శుభాలు, సంతోషాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి అనుగ్రహం మీపై ,మీ కుటుంబ సభ్యుల పై ఎల్లప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటూ శ్రీ వినాయకుని ఆశీస్సులతో

అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూనే..

పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉన్నతమైన లక్ష్యంతో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మట్టి వినాయకులను పూజించాలని, భక్తితో పాటు ప్రకృతి పట్ల బాధ్యతను



కలిగి ఉండడం మనందరి ధర్మం. ఈ వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించి, పర్యావరణహితమైన పండుగను జరుపుకోవాలని తెలియచేశారు.వినాయక పండుగ సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగినది అని, ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకునేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, వినాయక మండపాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రశాంతమైన వాతావరణం లో పండుగ నిర్వహించుకునేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని వినాయక మండపాల నిర్వాహకులకు తెలియచేశారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక భాద్యత అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మట్టి వినాయకులను పూజించాలని, పాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాల వలన చెరువులు కలుషితం అవుతాయి అని, చెరువులను కలుషితం కాకుండా చూడాలని, చెరువులను సంరక్షించుకోవాలని ,చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,, భక్తులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్వోసీ ని అందచేసిన ఆకపూడి గాంధీ.



రంగారెడ్డి జిల్లా , సెప్టెంబర్ 23 నవ సంఘర్షణ

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మండ కి చెందిన రాములు గారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన ఎల్వోసీ మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో నాయకులు పోతుల రాజేందర్, యాసిన్ మరియు తదితరులు పాల్గొన్నారు

## కొత్తపల్లి లో ఘనంగా గణపతి నవరాత్రుల వేడుకలు




యాచారం, సెప్టెంబర్ 23 నవ సంఘర్షణ

యాచారం మండలం కొత్తపల్లి గ్రామంలో అభినవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం బుధవారం గణనాథుడి నిమజ్జన వేడుకలను భక్తుల కోలాహలం మధ్య నిర్వహించారు.గత 20 సంవత్సరాలుగా అభినవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ వస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం గ్రామ ప్రజలంతా కలిసి భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.నిమజ్జన కార్యక్రమంలో యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లు వేణుగోపాల్ రెడ్డి,వంగ నరేందర్ రెడ్డి, కుందారం లోహిత్ రెడ్డి,విజయేందర్ రెడ్డి,మల్ రెడ్డి వెంకట్ రెడ్డి,సంజీవ రెడ్డి కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులతో రామంతాపూర్
# చిన్న చెరువులో సుందరీకరణ పనులు..

**-సిఎస్ఆర్ నిధులతో రామంతాపూర్ చిన్న చెరువులో సుందరీకరణ పనులు..**

**-తక్షణమే అభివృద్ధి పనులను చేపట్టాలని హైడ్రా కమిషనర్ ఆదేశం ఫలించిన పరమేశ్వర్ రెడ్డి కృషి ఫలితం**

నాగారం, సెప్టెంబర్ 23:-నవ సంఘర్షణ

రామంతాపూర్ లోని చిన్న చెరువులోనూ అభివృద్ధి, సుందరీకరణ పనుల విషయంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కృషి ఫలించింది. చిన్న చెరువులో అభివృద్ధి , సుందరీకరణ పనులు తక్షణమే ప్రారంభం కానున్నాయి. పరమేశ్వర్ రెడ్డి రామంతాపూర్ కు చెందిన గంగపుత్ర సంఘం ప్రతినిధులతో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని బుధవారం కలిశారు. గతంలో రామంతాపూర్ చిన్న చెరువు అభివృద్ధికి సరిపడ నిధులను కేటాయించకపోవడంఇతర సాంకేతిక కారణాలతో అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపట్టలేదని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. గతంలో ఎదురైనా ఇబ్బందులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు కావాల్సిన ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరార ఈసారి చెరువు అభివృద్ధికి, సుందరీకరణ పనులకు సరిపడా నిధులను మంజూరు



చేయడంతో పాటు సకాలంలో పనులను కూడా చేపట్టాలని కోరారు.

నిధులతో అభివృద్ధి, సుందరీకరణ పనులు పరమేశ్వర్ రెడ్డి వినతిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించారు. వెంటనే హబ్సిగూడ లోని నిర్వాహకులకు ఫోన్ చేశారు. సిఎస్అసర్ నిధుల కింద తక్షణం రూ.2 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. వారి నుంచి సానుకూల స్పందన రావడంతో చెరువులో సుందరీకరణ పనులను వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇవి మొదటి విడత నిధులేనని, పూర్తి స్థాయిలో అంచనా వేసి మిగతా నిధులను మంజూరు చేయనున్నట్లుగా రంగనాథ్ తెలిపారు. ఇదే కాకుండా పరమేశ్వర్ రెడ్డి కోరిక మేరకు గంగపుత్ర కులస్తులకు రామంతాపూర్ పెద్ద చెరువు వద్ద చేపల దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా కూడా అవకాశం కల్పించనున్నట్లుగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు సందీప్, పూస సత్తన్న, గూడమణి భాస్కర్, రఫిక్, అశోక్, జంపయ్య, అంజయ్య, గంగయ్య, శివా శ్రీకాంత్ యాదవ్, భాస్కర్, బుల్లెట్ అశోక్, మతీన్, సాయి, సలీమ్, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో షెడ్డు నిర్మాణంపై ఆందోళన..

**- ఫిర్యాదులు చేసినా స్పందించని కాప్రా మున్సిపల్ అధికారులు...జోనల్ కమిషనర్ జోక్యం కోరిన కాలనీవాసులు..**

నాగారం, సెప్టెంబర్ 23:-నవ సంఘర్షణ




చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో చేపడుతున్న షెడ్డు నిర్మాణంపై స్థానిక కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణానికి సంబంధించి పలు సందేహాలు, అభ్యంతరాలు ఉన్న నేపథ్యంలో కాప్రా మున్సిపాలిటీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సదరు షెడ్డు నిర్మాణం వల్ల భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాన్ని అధికారులు పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్థలాన్ని పరిశీలించకపోవడం, సమస్యను పట్టించుకోకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై జోనల్ కమిషనర్ తక్షణమే జోక్యం చేసుకుని నిర్మాణాన్ని పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

# తనకు కావాల్సిన వారికి అత్యంత విలువైన భూములు కేటాయిస్తున్నారు..

**-చంద్రబాబుపై వైసీపీ అధినేత సీఎం జగన్ ఆరోపణలు**

**-విశాఖ వైసీపీ నేతలతో సమావేశమైన జగన్**

**-కూటమి ప్రభుత్వంలో అడ్డగోలుగా భూములు పంచుకుంటున్నారని ఆరోపణ**

**-ప్రతి గ్రామంలో మంద్యం, గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోందని మండిపాటు**

తాడేపల్లి, సెప్టెంబర్ 23:-నవ సంఘర్షణ

వైసీపీ అధినేత జగన్ ఈరోజు విశాఖపట్నానికి చెందిన పార్టీ నేతలతో తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.రాష్ట్రంలో రూపాయికి చాక్లెట్ వస్తుందో లేదో తెలియదు కానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు 99



పైసలకే తనకు కావాల్సిన వారికి అత్యంత విలువైన భూములను కేటాయిస్తున్నారని విమర్శించారు. గీతం యూనివర్సిటీ పేరుతో 55 ఎకరాల భూమిని కేటాయించారంటే ఈ ప్రభుత్వంలో అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని, అడ్డగోలుగా భూములను పంచుకుంటున్నారని మండిపడ్డారు.

ప్రతి గ్రామంలో గంజాయితో పాటు

### విచ్చలవిడిగా మద్యం

ప్రతి గ్రామంలో గంజాయితో పాటు విచ్చలవిడిగా మద్యం దొరుకుతోందని, గుళ్లు, బడుల పక్కన కూడా బెల్టు షాపులు వెలిశాయని మండిపడ్డారు. విశాఖ మేయర్, కార్పొరేషన్‌ను ప్రభుత్వం హైజాక్ చేసిన తీరును ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ ప్రతి కార్యకర్తకు అన్ని వేళలా అండగా ఉంటుందని, విశాఖలోని తాగునీటి సమస్యలు, భూముల అక్రమాలపై ప్రజల్లో పోరాడాలని సూచించారు. చంద్రబాబుకు ప్రజాస్వామ్యం అంటే లెక్కలేదని, 2019 నంద్యాల ఉపఎన్నిక నుంచి పోలీసులను అడ్డుపెట్టుకుని అరాచకాలు చేస్తున్నారని ఆరోపించారు. తాత్కాలిక అధికారంతో విర్రవీగినా... శాశ్వతంగా నిలిచేది ప్రజాస్వామ్యమేనని, ప్రజల తీర్పు నుంచి ఎవరూ తప్పించుకోలేరని పేర్కొన్నారు

# మా షరతులకు అంగీకరిస్తే నేహార్ముజ్‌ను తెరుస్తాం

-స్పష్టం చేసిన ఇరాన్...న్యూయార్క్‌లో
-అమెరికా ప్రతినిధులతో అరాగ్చీ భేటీ



**న్యూయార్క్ సెప్టెంబర్ 23 నవ సంఘర్షణ**
ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు హాజరవుతున్న ఇరాన్ ప్రతినిధులతో అమెరికా అధికారులు న్యూయార్క్‌లో మూడు గంటల పాటు సమావేశమయ్యారు. ఈ భేటీ సానుకూలంగా జరిగిందని, ఒప్పందానికి రావడం రాకపోవడం ఇరాన్‌పై ఆధారపడి ఉన్నదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. 'ఇది ఓ మంచి సమావేశం. ఒప్పందానికి వస్తే వారికే ప్రయోజనం' అని వ్యాఖ్యానించారు. ఘర్షణల నివారణ కోసం ఇరాన్ ఎందుకు ఒప్పందం చేసుకోవడం లేదో తాను ఊహించలేకపోతున్నానని చెప్పారు. ఐరాస సర్వసభ్య సమావేశాలకు హాజరవుతున్న ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ అమెరికా ప్రత్యేక రాయబారులు స్టీవ్ విట్‌కాఫ్, జేర్డ్ కుష్నర్‌లతో చర్చలు జరిపారు. ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనాన్ని వెంటనే ఎత్తివేయాలని, స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయాలని, అన్ని రకాల పోరును నిలిపివేయాలని అరాగ్చీ ఈ సందర్భంగా డిమాండ్ చేశారని తెలిసింది. ఈ డిమాండ్లను నెరవేరిస్తే హార్మూజ్ జలసంధిని తెరుస్తామని ఆయన చెప్పారు. 'వారు నాతో మాట్లాడాలని అనుకుంటున్నారు. వారు మాతో మాట్లాడుతూనే ఉన్నారు. ఈ రోజు కూడా మాట్లాడారు. ఈ సంబంధం అభివృద్ధి చెందుతోంది' అని ఆయన తెలిపారు. చర్చలు కొనసాగుతాయని అంటూ అంతిమంగా ఒప్పందం కుదురుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అయితే అణ్వాయుధాన్ని పొందకుండా ఇరాన్‌ను నిరోధిస్తామని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఇరాన్ ప్రతినిధులతో చర్చలపై తాను చాలా సంతోషంగా ఉన్నానని విట్‌కాఫ్ వ్యాఖ్యానించారు. మధ్యవర్తులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తారని ఆయన చెప్పారు. కాగా గల్ఫ్, ప్రాంతీయ దేశాల దౌత్య యత్నాల కారణంగానే అమెరికా, ఇరాన్ ప్రతినిధులు చర్చలు జరిపారని తెలుస్తోంది.

# ఈసీల ఎంపిక చట్టంపై సుప్రీం ధర్మాసనం భిన్న తీర్పు

**విస్తృత ధర్మాసనంపై ఇక సీజేఐ నిర్ణయం**




**న్యూఢిల్లీ సెప్టెంబర్ 23 నవ సంఘర్షణ**
ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ), ఎన్నికల కమిషనర్ల(ఈసీల) నియామకాలను నియంత్రించే చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలా, వద్దా అనే విషయమై ఇద్దరు న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారం రెండు భిన్నమైన తీర్పులను వెలువరించింది. దీంతో ఈ పిటిషన్లను విస్తృత ధర్మాసనం ముందు ఉంచాలా, వద్దా అనే విషయమై ఇప్పుడు భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) నిర్ణయం తీసుకుంటారు. ఈ కేసును న్యాయమూర్తులు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ విచారించారు. సీఈసీ, ఈసీల నియామకానికి సంబంధించిన ఎంపిక కమిటీలో సీజేఐ స్థానంలో ప్రధాని నామినేట్ చేసే కేంద్ర మంత్రిని చేర్చిన 2023 నాటి చట్టాన్ని ఈ పిటిషన్లు సవాలు చేస్తున్నాయి. ఈ విషయాన్ని విస్తృత ధర్మాసనానికి నివేదించాల్సిన అవసరం లేదని జస్టిస్ దత్తా అభిప్రాయపడగా, ఈ పిటిషన్‌లో లేవనెత్తిన రాజ్యాంగపరమైన ప్రశ్నలను ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం పరిశీలించాల్సిన అవసరం ఉందని జస్టిస్ శర్మ తన తీర్పులో పేర్కొన్నారు. ఈ పిటిషన్లను మేము ఐదు రోజులకు పైగా విన్నాము. ఏకతాటిపై మాట్లాడి ఉంటే సంస్థాగత సమైక్యతకు దోహదపడి ఉండేది. దురదృష్టవశాత్తు మా అభిప్రాయాలు వేర్వేరుగా ఉన్నాయి. పాలకులు చట్టానికి కట్టుబడి ఉంటారు. కానీ దానికి అతీతులు కారు అనేది రాజ్యాంగ వ్యవస్థ మౌలిక సూత్రం అని జస్టిస్ దత్తా తీర్పు ఇచ్చారు. జస్టిస్ శర్మ దీనితో విభేదిస్తూ రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా ఎంపిక కమిటీ తటస్థ సభ్యుడిని చేర్చకపోవడంలో పార్లమెంట్ నిర్ణయం సరైనదేనా, కాదా అనేది విస్తృత ధర్మాసనం పరిశీలించాల్సిన విషయమని పేర్కొన్నారు.

# వచ్చే ఆదివారం ప్రభుత్వ బ్యాంకులు పని చేస్తాయి

**సమ్మె నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటన**




**న్యూఢిల్లీ సెప్టెంబర్ 23 నవ సంఘర్షణ**
ఈ నెల 28 నుంచి 30 వరకు దేశవ్యాప్త బ్యాంక్ ఉద్యోగుల సమ్మె కారణంగా ఈ నెల 27న, ఆదివారం ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు అదనంగా పని చేస్తాయని కేంద్ర ఆర్థిక శాఖ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నది. రెండు రోజుల వారాంతపు సెలవుల(ఈ నెల 26, 27) తర్వాత సమ్మె మొదలు కానున్న నేపథ్యంలో వినియోగదారులకు సేవల్లో సుదీర్ఘ కాలం అంతరాయం కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. ఈ నెల 27న బ్యాంకులు, బ్యాంకింగ్ ఆఫీసులు, ఏటీఎంతో కూడిన శాఖలు, కరెన్సీ చెస్ట్‌లు(పెట్టెలు) పనిచేసేందుకు ఆర్బీఐ కూడా ఆమోదం తెలిపింది.

# పురోగమనంలో చైనా

**నాటి జిన్‌పింగ్ అమెరికా పర్యటనతో పోలిస్తే నేడు గణనీయ మార్పులు**

**టెక్, తయారీ రంగాలలో ?అసమాన ?అభివృద్ధి**



**బీజిం సెప్టెంబర్ 23 నవ సంఘర్షణ**
సుమారు దశాబ్ద కాలం తర్వాత చైనా అధినేత జిన్‌పింగ్ తొలిసారిగా మూడు రోజుల పర్యటన నిమిత్తం అమెరికా చేరుకున్నారు. వాషింగ్టన్ వెలుపల ఉన్న ఆండ్రూస్ వైమానిక స్థావరం వద్ద అమెరికా అధ్యక్షు డు ట్రంప్ ఆయనకు స్వయంగా స్వాగతం పలికారు. జిన్‌పింగ్ అధ్యక్ష భవనం వద్దకు కారులో వచ్చే వరకూ వేచి ఉండకుండా ట్రంప్ విమానా శ్రయానికి వచ్చారు. అనంతరం శ్వేతసౌ ధంలో సైనిక విమానాల విన్యా సాలతో సుమారు 500 మంది సైనికులతో స్వాగత కార్యక్రమం జరిగింది. దశాబ్ద కాలం క్రితం అమెరికాలో జిన్‌పింగ్, ట్రంప్ కలుకున్నప్పటికీ ఇప్పటికీ పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

**టెక్ దిగ్గజంగా ఆవిర్భావం**
2017లో ట్రంప్ యొక్క మార్-ఏ-లాగో రిసార్టులో ఇరువురు నేతల భేటీ జరిగింది. ఆ సమయంలో అనేక రంగాల లో అమెరికా కంటే చైనా వెనుకబడి ఉంది. సాంకేతికంగా, వాణిజ్య పరంగా చైనాతో ట్రంప్ ఘర్షణలకు దిగే అవకాశాలు అప్పుడు ఎక్కువగా కన్పించాయి. అయితే ఇప్పుడు పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంది. నేడు పరివర్తన చెందిన దేశానికి జిన్‌పింగ్ నేతృత్వం వహిస్తున్నారు. ప్రపం చంలో రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనా ఓ టెక్ దిగ్గజంగా ఆవిర్భవిం చింది. దేశీయ సాంకేతిక ప్రతిభ ఏఐ నమూనాలను సిలికాన్ వ్యాలీ యొక్క అగ్రస్థానానికి మరింత చేరువ చేసింది. చైనా అంతరిక్ష సంస్థలు ప్రపంచ ఛాంపి యన్ స్పేస్‌ఎక్స్‌ను లక్ష్యంగా చేసుకొని పునర్వినియోగ రాకెట్లను ప్రయోగించి విజయవంతంగా ల్యాండ్ చేస్తున్నాయి. ఇంధనం నుంచి ఏఐ, రోబోట్లు, మెమరీ చిప్‌ల వరకూ వివిధ రంగాల కంపెనీలు గత సంవత్సరం బడా స్టాక్‌మార్కెట్లలో ఆరంగేట్రం చేశాయి.

**వాణిజ్యంలో ముందంజ**
చైనా తయారీ రంగం గత సంవత్సరం 1.2 ట్రిలియన్ డాలర్ల ప్రపంచ వాణిజ్య మిగులును నమోదు చేసింది. ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ ప్యానల్స్, చిప్‌లకు పెరుగుతున్న డిమాండ్ దీనికి కొంత వరకూ కారణమైంది. ముఖ్యంగా అరుదైన భూ ఖనిజాలపై చైనాకు ఉన్న పట్టు.... ట్రంప్ యొక్క 'అమెరికా ఫస్ట్' వాణిజ్య యుద్ధంపై బీజింగ్‌కు ఓ ప్రత్యేకమైన ఆధిక్యతను కట్టబెట్టింది. ఓ వైపు అమెరికా తన మిత్రదేశాలను దూరం చేసుకుంటూ ఇరాన్ యుద్ధాన్ని ఎలా ముగించాలో తెలియక నానా అవస్థలు పడుతుంటే మరోవైపు జిన్‌పింగ్ చైనాను బాధ్యతాయుతమైన, నమ్మదగిన ప్రపంచ నాయకురాలిగా నిలిపి దాని ప్రతిష్టను పెంచుతున్నారు. ఇప్పుడు బీజింగ్‌లో సర్వత్రా ఒకే అభిప్రాయం వినిపిస్తోంది. అదేమిటంటే చైనాను అమెరికా ఏకపక్షంగా డిమాండ్లు చేసే రోజులు పోయాయి. 'తొమ్మిది సంవత్సరాల కంటే ఇప్పుడు చైనాలో ఎంతో ఆత్మవిశ్వాసం కన్పిస్తోంది. అంతకంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే అమెరికాను అదుపులో ఉంచడానికి చైనా ఒక సమర్థవంతమైన మార్గాన్ని కనుగొంది' అని షాంఘైలోని ఫుడాన్ యూనివర్సిటీకి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్ డీన్, ప్రభుత్వ విదేశాంగ విధాన సలహాదారు వూ జిన్‌బో చెప్పారు. చైనాను అమెరికా మరింత సమానత్వంతో, గౌరవంతో చూడాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

# పతంజలి నెయ్యిలో కల్తీ లేదు..

**- మందులపై నిషేధం అబద్ధం.. స్వామి రామ్‌దేవ్**



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 23 నవ సంఘర్షణ**
పతంజలి నెయ్యి కల్తీ జరిగిందంటూ జరుగుతున్న ప్రచారంపై స్వామి రామ్‌దేవ్ స్పందించారు. ఈ ప్రచారంలో నిజం లేదన్నారు. అలాగే, తమ సంస్థ తయారు చేసే ఔషధాల్ని నిషేధించారు అంటూ జరుగుతున్న ప్రచారం కూడా అబద్ధం అన్నారు. ఇటీవల పతంజలి సంస్థ ఉత్పత్తులపై జరుగుతున్న ప్రచారంపై స్వామి రామ్‌దేవ్ స్పందించారు. ఈ అంశంపై బుధవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. తమ సంస్థ తయారు చేస్తున్న ఔషధాన్ని సుప్రీంకోర్టు నిషేధించలేదని స్పష్టం చేశారు. పతంజలి రూపొందించే ఔషధాలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని, అలాగే, ఇండియాలోని, విదేశాల్లోని అన్ని సంస్థల ప్రమాణాలకు మించి ఉన్నాయని వివరించారు. పతంజలి నెయ్యిలో కూడా ఎలాంటి కల్తీ లేదని, అవసరమనుకుంటే దేశంలోని ఏ ల్యాబ్‌లో అయినా పరీక్షించుకోవచ్చన్నారు. ముఖ్యంగా పతంజలి నెయ్యిలో జంతువుల కొవ్వు, ఎముకల పొడి కలిసిందనే ప్రచారంలో కూడా నిజం లేదన్నారు. కొంతకాలంగా పతంజలి ఉత్పత్తులపై దుష్ప్రచారం జరుగుతోందన్నారు. మరోవైపు పతంజలి ఉత్పత్తులపై బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ సింగ్ చేసిన ఆరోపణలపై కూడా రామ్‌దేవ్ స్పందించారు. ఆయనకు ఈ అంశంపై అవగాహన లేదని, అందరూ చేస్తున్న దుష్ప్రచారం, వదంతుల్ని నమ్మి ఆయన వ్యాఖ్యలు చేశారని రామ్‌దేవ్ వివరించారు. ఈ విషయంలో అన్ని ఆరోపణలకు సమాధానం ఇచ్చామన్నారు. అలాగే, ఆయనపై దాఖలు చేసిన పరువునష్టం దావా కేసును కూడా పతంజలి సంస్థ ఉపసంహరించుకుందని తెలిపారు. డ్రగ్ అండ్ రెమెడీ యాక్ట్ గురించి రామ్‌దేవ్ స్పందిస్తూ.. ఈ చట్టం పాతకాలం నాటిదని, ఈ చట్టాన్ని మార్చాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

# సూపర్ ఎల్ నినోతో 4.5 లక్షల మరణాలు!

**-ఉష్ణోగ్రతల వల్ల భారత్‌లో 15,800 చావులు!**
**-ప్రభుత్వాలు ఎమర్జెన్సీ సేవలు చేపట్టాలి**
**-యూనివర్సిటీ ఆఫ్ షికాగో అధ్యయనం హెచ్చరిక**



**షికాగో సెప్టెంబర్ 23 నవ సంఘర్షణ**
సూపర్ ఎల్ నినో వల్ల రానున్న ఆరు నెలల్లో ప్రపంచవ్యాప్తంగా 4,51,000 మరణాలు సంభవించనున్నాయని.. అందులో ఉష్ణోగ్రత సంబంధిత కారణాల వల్ల భారత్‌లో 15,800 చావులు సంభవిస్తాయని బుధవారం విడుదలైన యూనివర్సిటీ ఆఫ్ షికాగో అధ్యయనం తెలిపింది. 'ఇండియాలో సంభవించే మరణాల్లో సుమారు సగం డిసెంబర్ నుంచి ఫిబ్రవరి మధ్యలో సంభవించవచ్చు. మరణాలు అక్కడితో ఆగవు. ఎండా కాలంలో ఈ సంఖ్య మరింత పెరగవచ్చు' అని పేర్కొన్నది. ఈ నేపథ్యంలో అత్యవసర స్పందన సేవలు, స్థిరమైన ప్రయత్నాలను ప్రభుత్వాలు చేపట్టాలని నివేదిక సూచించింది. ఉష్ణోగ్రత హెచ్చరిక జారీ, బడుగు వర్గాలకు ఆరోగ్య సేవలు, శీతలీకరణ కేంద్రాలు, హైడ్రేషన్ స్టేషన్ల ఏర్పాటు, కార్మికుల భద్రత, ఆరోగ్య వ్యవస్థ సామర్థ్య విస్తరణ చేపట్టాలని కోరింది. ఎల్ నినో వల్ల రానున్న నెలల్లో ప్రపంచ భూ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 1.2 డిగ్రీల సెంటిగ్రేడ్ ఎక్కువ ఉండొచ్చని వెల్లడించింది.

# ఎన్నికల సంఘం రిగ్గింగ్‌ను అనుమతిస్తే అది దేశ ద్రోహం, రాజ ద్రోహమే



**సెప్టెంబర్ 23 నవ సంఘర్షణ**
ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయని తెలిసి కూడా సీఈసీ జ్ఞానేష్ కుమార్ వాటిని అనుమతిస్తే అది దేశ ద్రోహం, రాజ ద్రోహమే అవుతుందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా వ్యాఖ్యానించారు. వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ ఎంపీ అయిన ఆమె ఎన్నికల అక్రమాలకు పాల్పడుతున్న వారిని కచ్చితంగా నిలదీయాలని అన్నారు. ఇక్కడి నిలంబూర్‌లో విలేకరులతో మాట్లాడిన ప్రియాంకాగాంధీ.. భారత ఎన్నికల సంఘం వ్యవహారాల్లో చోటుచేసుకుంటున్న పక్షపాతం, అన్యాయం గురించి తన సోదరుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిరంతరం గళమెత్తుతున్నారని అన్నారు. ఆయన అనేక సమస్యలను పదేపదే ప్రస్తావించారని, ఇప్పుడు స్వయంగా ఎన్నికల కమిషనర్లు కూడా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు కొన్ని సమస్యలను వివరించినట్లు వార్తా మాధ్యమాల్లో కూడా వెల్లడవుతోందని చెప్పారు. ఓట్లచోరీ అనేది మన ప్రజాస్వామ్యానికి అత్యంత తీవ్రమైన సమస్య అని తాను భావిస్తున్నానని ప్రియాంకాగాంధీ అన్నారు. ఎన్నికలే సక్రమంగా లేకపోతే ఇక ప్రజాస్వామ్యం ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగకుండా ఏ విధంగానైనా అక్రమాలకు తావిచ్చేలా ఉండి, అందులో భారత ఎన్నికల సంఘం సహకరిస్తుంటే, ఎన్నికల కమిషనర్‌కు ఆ విషయం తెలిసి ఉండి కూడా దానిని జరగనిస్తుంటే అది ప్రజాస్వామ్యంపై జరిగిన అత్యంత తీవ్రమైన దాడి అవుతుందని వ్యాఖ్యానించారు.

# కూతుళ్లుంటే కలదు సుఖం!

**-ఇద్దరు ఆడపిల్లలున్న తల్లిదండ్రులే ఎక్కువ సంతోషంగా ఉంటారు**
**-చైనా పరిశోధకుల అధ్యయనం**



**బీజింగ్ :సెప్టెంబర్ 23 నవ సంఘర్షణ**
ఎంత మంది పిల్లలుంటే మంచిది.. ఇది ఎంతో మంది తల్లిదండ్రుల్లో వినిపించే మాట. సైన్స్ ప్రకారం సంతోషంగా జీవించాలంటే ఇద్దరుండాలి. ఒక కూతురున్న తల్లిదండ్రులు సంతోషంగా జీవిస్తున్నారు. అందులోనూ ఇద్దరు ఆడపిల్లలున్న పేరెంట్స్ ఎక్కువ సంతోషంగా జీవిస్తున్నారని తేలింది. ఉదాహరణకు.. ఒబామా దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు. అలాగే నటుడు ర్యాన్ గోస్లిన్, ఇవా మెండిస్ దంపతులకూ ఇద్దరు ఆడపిల్లలే. ఈ జంటలు జీవితంలో అత్యంత సంతోషంగా జీవిస్తున్నాయని నివేదికలు చెబుతున్నాయి. చైనాకు చెందిన జెజియాంగ్ గోంగ్ షాంగ్ వర్సిటీకి చెందిన పరిశోధకులు 2012 నుంచి 2021 వరకు వివిధ దశల్లో తాము నిర్వహించిన సర్వేలను పరిశీలించారు. ఈ సర్వేల్లో 49,752 కుటుంబాలు పాల్గొన్నాయి.

**కూతుర్లతోనే అధిక సంతోషం..**
పిల్లల సంఖ్య, పిల్లల లింగం, తల్లిదండ్రుల సంతోషం మధ్య సంబంధాలను గత సర్వేల ఆధారంగా పరిశోధకులు అంచనా వేశారు. ముఖ్యంగా మధ్య వయసున్న ఒక్క కుమార్తె ఉన్న తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నామని చెప్పగా.. ఇద్దరు కూతుర్లున్న పేరెంట్స్ ఎక్కువ సంతోషంగా ఉన్నామని చెప్పారని పరిశోధకుల నివేదిక తెలిపింది. కుమార్తెలు భావోద్వేగాలను ఎక్కువగా వ్యక్తపరచడం, కుటుంబ సంబంధాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు.. తల్లిదండ్రులతో ఎక్కువ సేపు గడుపుతున్నారని నివేదిక తెలిపింది.

# బిజినెస్

# భారీగా పెరిగిన బంగారం ధరలు

## లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు

**-చమురు ధరల స్థిరీకరణతో మార్కెట్‌కు ఊతం**



**ముంబై:**
దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాలతో ముగిశాయి. అమెరికా-ఇరాన్ చర్చలపై ఆశలు పెరగడంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు స్థిరపడటం పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను బలపరిచింది. దీంతో కీలక సూచీలు రోజు మొత్తం సానుకూల ధోరణిలో ట్రేడై గ్రీన్‌లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 299.17 పాయింట్లు లేదా 0.40 శాతం పెరిగి 74,828.25 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 117.80 పాయింట్లు లేదా 0.50 శాతం లాభపడి 23,446.80 వద్ద స్థిరపడింది.

**మెటల్ షేర్ల జోరు**
మార్కెట్లో మెటల్ రంగం షేర్లు మంచి ప్రదర్శన కనబర్చాయి. నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 2 శాతానికి పైగా లాభపడింది. టాటా స్టీల్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి కంపెనీల షేర్లలో కొనుగోళ్లు పెరిగాయి. నిఫ్టీ-50లో టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ అగ్రగాములుగా నిలిచాయి.

**ఐటీ రంగం వెనుకబాటు**
ఇతర రంగాలు లాభపడినప్పటికీ ఐటీ రంగం మాత్రం ఒత్తిడిని ఎదుర్కొంది. టెక్నాలజీ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించడంతో నిఫ్టీ ఐటీ సూచీ బలహీనంగా ముగిసింది.

**చమురు ధరల ప్రభావం**
అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు సానుకూలంగా సాగవచ్చన్న అంచనాలతో చమురు ధరలు అదుపులో ఉండటం మార్కెట్లకు మద్దతుగా నిలిచింది. చమురు ధరలు స్థిరంగా ఉంటే ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గుతుందనే ఆశలు కూడా పెట్టుబడిదారులను ఆకర్షించాయి.
మొత్తంగా మెటల్, ఫైనాన్స్ రంగాల షేర్లలో కొనుగోళ్లు పెరగడం, అంతర్జాతీయ సంకేతాలు అనుకూలంగా ఉండటంతో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాలతో ముగిశాయి.

**-పసిడి ప్రియులకు మరో షాక్..**

**10 గ్రాములపై రూ.870 వరకు పెరుగుదల**




హైదరాబాద్
బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి పసిడి ధరలు మరోసారి షాక్ ఇచ్చాయి. గత కొన్ని రోజులుగా హెచ్చుతగ్గులు నమోదు చేస్తున్న బంగారం ధరలు బుధవారం భారీగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం, పెట్టుబడిదారుల కొనుగోళ్లు పెరగడం, డాలర్ కదలికలు వంటి కారణాలతో పసిడి ధరలు ఎగబాకాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.800 పెరిగి రూ.1,41,350కు చేరుకుంది. అలాగే 24 క్యారెట్ల 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.870 పెరిగి రూ.1,54,200కు చేరింది. ఒక్కరోజులోనే గణనీయమైన పెరుగుదల నమోదు కావడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వెండి ధరల్లో ఎలాంటి మార్పు కనిపించలేదు. కిలో వెండి ధర రూ.2,55,000 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. పరిశ్రమల అవసరాలు, అంతర్జాతీయ మార్కెట్ ధోరణులను బట్టి వెండి ధరలు రానున్న రోజుల్లో మారే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారంపై డిమాండ్ పెరగడం, ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా బంగారాన్ని ఆశ్రయించడం వల్ల ధరలు పెరుగుతున్నాయి. రానున్న రోజుల్లో ప్రపంచ మార్కెట్ పరిణామాలను బట్టి పసిడి ధరల్లో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇవే ధరలు కొనసాగుతున్నట్లు బులియన్ మార్కెట్ వర్గాలు తెలిపాయి. దీంతో పెళ్లిళ్లు, శుభకార్యాల కోసం బంగారం కొనుగోలు చేయాలనుకునే వారు ధరల పెరుగుదలతో ఆందోళన చెందుతున్నారు.

## శబ్దాన్ని అడ్డుకునే ప్రీమియం ఇయర్‌బడ్స్

**శబ్దాన్ని అడ్డుకునే ప్రీమియం ఇయర్‌బడ్స్**

**-అధునాతన ఫీచర్లతో సంగీత ప్రియులకు ప్రత్యేక అనుభూతి**



సంగీతాన్ని ఆస్వాదించే వారికి ప్రీమియం వైట్ ఇయర్‌బడ్స్ అత్యుత్తమ అనుభూతిని అందిస్తున్నాయి. చుట్టూ ఎంత శబ్దం ఉన్నా అంతరాయం లేకుండా సంగీతాన్ని వినేందుకు వీటిలో అధునాతన సాంకేతికతను అందించారు. ఈ ఇయర్‌బడ్స్‌లో ఉన్న అడాప్టివ్ ఏఎన్‌సీ 2.0 (నాయిస్ క్యాన్సిలేషన్) ఫీచర్ పరిసరాల్లోని అనవసర శబ్దాలను గుర్తించి తగ్గిస్తుంది. దీంతో వినియోగదారులు స్పష్టమైన ఆడియోను ఆస్వాదించవచ్చు. అలాగే వాయిస్ డిటెక్ట్ సదుపాయం ద్వారా వినియోగదారు మాట్లాడటం ప్రారంభించిన వెంటనే సంగీతం వాల్యూమ్ స్వయంచాలకంగా తగ్గి సంభాషణకు అనుకూలంగా మారుతుంది. హై-ఫై ఆడియో, టూ-వే స్పీకర్ వ్యవస్థ కారణంగా పాటలు మరింత స్పష్టంగా, నాణ్యమైన శబ్దంతో వినిపిస్తాయి. సంగీతంలోని సూక్ష్మ ధ్వనులను కూడా వినిపించేలా ఈ సాంకేతికత పనిచేస్తుంది. ఆకర్షణీయమైన తెలుపు రంగు, కాంపాక్ట్ డిజైన్ ఈ ఇయర్‌బడ్స్‌కు ప్రత్యేకతను తీసుకొచ్చాయి. రోజువారీ వినియోగానికి అనువుగా రూపొందించిన వీటిలో బ్లూటూత్ కనెక్టివిటీ, టచ్ నియంత్రణలు అందుబాటులో ఉన్నాయి. అంతేకాకుండా గెలాక్సీ పరికరాల అనుసంధానం సౌకర్యంతో ఫోన్, ట్యాబ్లెట్, ల్యాప్‌టాప్‌ల మధ్య సులభంగా కనెక్ట్ చేసుకోవచ్చు. అత్యాధునిక ఫీచర్లు, నాణ్యమైన ఆడియో అనుభూతి, సౌకర్యవంతమైన డిజైన్ కోరుకునే వారికి ఈ ప్రీమియం ఇయర్‌బడ్స్ మంచి ఎంపికగా నిలుస్తున్నాయి.

# స్పోర్ట్స్

## ఐపీఎల్ 2027 మినీ వేలం వేదిక ఖరారు

**-గోవా వేదికగా జరుగుతుందని బీసీసీఐ ప్రకటన**

**-డిసెంబర్ 14-16 మధ్య వేలం జరిగే ఛాన్స్**




ప్రపంచంలోనే అత్యంత ఆదరణ పొందిన టీ20 లీగ్ ఐపీఎల్ వేలం వేదికపై ఎట్టకేలకు క్లారిటీ వచ్చింది. గత మూడేళ్లుగా దుబాయ్, సౌదీ అరేబియా (జెల్లా), అబుదాబి వంటి విదేశీ వేదికలలో విజయవంతంగా వేలం నిర్వహించిన బీసీసీఐ, ఈసారి అంటే ఐపీఎల్ 2027కు ముందు జరిగే ఆటగాళ్ల కొనుగోలు ప్రక్రియను తిరిగి భారతదేశానికి తీసుకువచ్చింది. ఈ ఏడాది డిసెంబర్ నెలలో గోవా తీరంలో ఐపీఎల్ 2027 మినీ ఆక్షన్ నిర్వహించనున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా సెప్టెంబర్ 23న అధికారికంగా వెల్లడించారు. ఈ ఏడాది వేలం డిసెంబర్ మధ్యలో, ముఖ్యంగా డిసెంబర్ 14 నుంచి 16 తేదీల మధ్య వేలం జరిగే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుత 2023-27 సైకిల్‌లో ఇది చివరి మినీ ఆక్షన్ కానుంది. గతంలో వివాహాల సీజన్ కారణంగా భారతదేశంలోని ప్రముఖ హోటళ్ల లభ్యత కష్టంగా మారడంతో విదేశీ వేదికలను ఎంచుకోవాల్సి వచ్చిందని, అయితే ఈసారి వేలం చిన్నది కావడం వల్ల గోవాను సరైన వేదికగా నిర్ణయించామని బోర్డు వర్గాలు తెలిపాయి. ఇక ఐపీఎల్ 2027 సీజన్ సాధారణంగా మార్చి చివరి వారం నుంచి మే 30 వరకు జరగనుంది.

**ఆక్షన్ ముందే జోరుగా ఆటగాళ్ల మార్పిడి!**
ఇప్పటికే రాబోయే సీజన్ కోసం ఫ్రాంచైజీల మధ్య ట్రేడింగ్ రూపంలో బిగ్ మూమెంట్స్ మొదలయ్యాయి. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి రిషభ్ పంత్ పునరాగమనం చేయగా, స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఢిల్లీ నుంచి లక్నో సూపర్‌జెయింట్స్‌కు మారాడు. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్ తమ కొత్త హెడ్ కోచ్‌గా భారత మాజీ ఫాస్ట్ బౌలర్ జహీర్ ఖాన్‌ను నియమించింది. ఇక కేకేఆర్ కొత్త కెప్టెన్ వేటలో పడగా, ముంబై ఇండియన్స్ డైరెక్టర్ ఆఫ్ పెర్ఫార్మెన్స్‌గా జుబిన్ భరుచాను నియమించుకుంది.

**డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి ఆర్సీబీ!**
ఆటగాళ్ల రిటెన్షన్ డెడ్‌లైన్ సాధారణంగా నవంబర్ చివరి వారంలో పూర్తవుతుంది. ఆలోపు జట్లు తమ ఆటగాళ్ల జాబితాను ఖరారు చేయాల్సి ఉంటుంది. కాగా, 2025, 2026 సీజన్లలో వరుసగా ఛాంపియన్‌గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు ఐపీఎల్ 2027లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది. ఈ మినీ వేలంలో ఫ్రాంచైజీలు ఎవరిపై కోట్లు కుమ్మరిస్తాయో, ఏ ఆటగాళ్లు ఏ జట్లలోకి చేరుతారో చూడటానికి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## 14న ఉప్పల్‌లో భారత్-వెస్టిండీస్ టీ20 మ్యాచ్..

**2 వేల మంది ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు ఫ్రీ ఎంట్రీ**




**హైదరాబాద్, ఆట ప్రతినిధి**
భారత్- వెస్టిండీస్ మధ్య అక్టోబర్ 14న ఉప్పల్ స్టేడియంలో జరిగే టీ20 మ్యాచ్ చూసేందుకు 2 వేల మంది ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు ఉచితంగా టికెట్లు ఇవ్వనున్నట్లు హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) కార్యదర్శి జీవన్ రెడ్డి ప్రకటించారు. దాదాపు రెండేండ్ల తర్వాత నగరంలో జరగబోతున్న అంతర్జాతీయ మ్యాచ్‌కు ఏర్పాట్లు ప్రారంభించామని బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో చెప్పారు. ఉప్పల్ స్టేడియంలో గతంలో ఉన్న విద్యుత్ సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించామని, మ్యాచ్ సాఫీగా జరిగేలా ప్రత్యేకంగా గ్రౌండ్‌స్టాఫ్, ఇతర సిబ్బందిని సిద్ధం చేస్తున్నామని జీవన్ రెడ్డి తెలిపారు. ఇక, గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు ?డ చెప్పారు. మహబూబ్‌నగర్, కరీంనగర్‌లో గ్రౌండ్లు సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే రెండు అకాడమీలను ప్రారంభించి పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. కాగా, హెచ్‌సీఏ కొత్త కార్యవర్గానికి ఎన్నికలు నవంబర్ నెలలో జరిగే అవకాశం ఉందని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఏషియన్ గేమ్స్‌లో రజతం సాధించిన మీరాబాయి చాను

**-28 ఏళ్ల తర్వాత వెయిట్ లిఫ్టింగ్‌లో భారత్‌కు పతకం**

**-పతకం గెలిచాక భావోద్వేగానికి గురైన మీరాబాయి**




భారత స్టార్ వెయిట్‌లిఫ్టర్, ఒలింపిక్ పతక విజేత మీరాబాయి చాను ఆసియా క్రీడలు 2026లో సరికొత్త చరిత్ర సృష్టించింది. మహిళల 49 కేజీల కేటగిరీలో 198 కేజీలు (స్నాచ్‌లో 87 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 111 కిలోలు) ఎత్తి, రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఆసియా క్రీడల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో భారత్‌కు పతకం దక్కి సరిగ్గా 28 ఏళ్లు అవుతోంది. 1998 బ్యాంకాక్ ఏషియన్ గేమ్స్‌లో సిడ్నీ ఒలింపిక్ మెడలిస్ట్ కర్ణం మల్లేశ్వరి కాంస్య పతకం సాధించగా, ఆ తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు చాను భారత్‌కు పతకాన్ని అందించింది. అయితే ఈ విజయంపై స్పందిస్తూ మీరాబాయి తీవ్ర భావోద్వేగానికి లోనైంది. “నా కెరీర్‌లో ఇప్పటివరకు ఒలింపిక్స్, కామన్వెల్త్, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో పతకాలు సాధించా. కానీ ఆసియా క్రీడల పతకం మాత్రమే నా మెడల్ కేబినెట్‌లో లోపించింది. ఈ రోజుతో ఆ కల నెరవేరింది. నా కోచ్‌తో పాటు నేను కన్న కల సఫలమైనందుకు చాలా సంతోషంగా ఉంది. వెయిట్‌లిఫ్టింగ్‌లో భారత్‌కు సుదీర్ఘ కాలం పతకం లేదనే లోటును తీర్చగలిగా” అని సంతోషం వ్యక్తం చేసింది.

**ప్రధాని మోదీకి, దేశ ప్రజలకు కృతజ్ఞతలు!**
తన విజయ ప్రయాణంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ అందించిన ప్రోత్సాహాన్ని చాను కొనియాడింది. “ఆటగాళ్ళు ఓడిపోయినా, గెలిచినా ప్రధాని మోదీ ఒక్కలాగే చూస్తారు. ఓడిపోయినప్పుడు కూడా నైతిక స్థైర్యాన్ని ఇస్తూ నిరంతరం క్రీడాకారులను ముందుకు నడిపిస్తారు. అలాంటి ఆదరణ దక్కడం మాకు పెద్ద విజయం. అలాగే ప్రతి మ్యాచ్‌లోనూ నాకు అండగా నిలిచి, ప్రార్థనలు చేసిన భారత ప్రజలకు ఎంత కృతజ్ఞతలు చెప్పినా తక్కువే” అని తెలిపింది.

**మరో 100 మంది మీరాబాయిలు రావాలి'!**
క్రీడల్లోకి వచ్చే యువతులకు, చిన్న పిల్లలకు తన విజయం స్ఫూర్తిగా నిలవాలని మీరాబాయి చాను కోరుకుంది. “నేను మొదట్లో సీనియర్ క్రీడాకారులను చూసి స్ఫూర్తి పొంది ఈ స్థాయికి వచ్చా. ఇప్పుడు నన్ను చూసి మరెంతో మంది అమ్మాయిలు వెయిట్‌లిఫ్టింగ్‌లోకి వస్తే సంతోషిస్తా. వెయిట్‌లిఫ్టింగ్‌లో కేవలం ఒకే ఒక్క మీరాబాయి ఉండకూడదు, మరో 100 మంది మీరాబాయి చానులు తయారుకావాలి. క్రీడల్లో రాణించాలనుకునే వారు నాతో వచ్చి ప్రాక్టీస్ చేయవచ్చు. దేశం కోసం మరిన్ని పతకాలు సాధిద్దాం” అని మీరాబాయి చాను యువతకు పిలుపునిచ్చింది.




# సూరి 'మండాడి' సెన్సేషన్..

## రూ.100 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చినట్టు నిర్మాతల అధికారిక ప్రకటన




తమిళ నటుడు సూరి కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'మండాడి' బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే ఈ సినిమా రూ.100 కోట్ల వసూళ్ల మార్కును దాటినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఆర్‌ఎస్ ఇన్ఫోటైన్మెంట్ సంస్థ తన సామాజిక మాధ్యమ ఖాతా ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. అన్ని ప్రాంతాల్లో ప్రేక్షకుల నుంచి లభించిన ఆదరణతో 'మండాడి' రూ.100 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టిందని నిర్మాతలు పేర్కొన్నారు. ఈ నెల 10న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'మండాడి'కి తొలి రోజు నుంచే మంచి స్పందన లభించింది. కథ, నటీనటుల పర్‌ఫార్మెన్స్, తీరప్రాంత జీవనశైలి, సముద్ర నేపథ్యంలో తెరకెక్కించిన సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయని చిత్ర బృందం చెబుతోందిముఖ్యంగా సాధారణ కమర్షియల్ కథలకు భిన్నంగా సముద్రంలో జరిగే పడవ పోటీలను ప్రధాన అంశంగా తీసుకోవడంతో పాటు.. తీరప్రాంత ప్రజల జీవన విధానం, వారి సంప్రదాయాలు, భావోద్వేగాలు, పట్టుదల, పోరాటాన్ని కథలో భాగంగా చూపించడం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. రూ.100 కోట్ల వసూళ్ల మైలురాయిని అందుకున్న సందర్భంగా నిర్మాణ సంస్థ ఆర్‌ఎస్ ఇన్ఫోటైన్మెంట్ స్పందించింది. 'మండాడి' చిత్రానికి ఇది గొప్ప విజయదినమని పేర్కొంటూ.. ఈ ఏడాది విజయవంతమైన చిత్రాల్లో ఇది కూడా ఒకటిగా నిలిచిందని తెలిపింది. అన్ని ప్రాంతాల్లో సినిమా విజయాన్ని అందుకోవడం ప్రేక్షకుల విజయమని నిర్మాతలు పేర్కొన్నారు. సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. 'మండాడి'లో సూరికి జోడీగా మహిమా నంబియార్ నటించింది. సుహాస్, సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రతి పాత్రకు కథలో ప్రాధాన్యం ఉండేలా దర్శకుడు పాత్రలను తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. సూరి ఇప్పటికే నటుడిగా విభిన్న పాత్రలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే కథానాయకుడిగా ఆయన చేస్తున్న చిత్రాల్లో 'మండాడి' ప్రత్యేకంగా నిలిచిందని అభిమానులు చెబుతున్నారు. ముఖ్యంగా సముద్రం, పడవ పోటీలు, తీరప్రాంత జీవితం నేపథ్యంలో సాగే కథలో సూరి నటన సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. 'మండాడి' చిత్రానికి మదిమారన్ పుగళేంది దర్శకత్వం వహించారు. సాధారణంగా ప్రేక్షకులకు పెద్దగా పరిచయం లేని తీరప్రాంత జీవన ప్రపంచాన్ని కథకు నేపథ్యంగా తీసుకుని.. అక్కడి ప్రజల భావోద్వేగాలు, వారి జీవిత పోరాటాలు, సముద్రంతో వారికి ఉన్న అనుబంధాన్ని దర్శకుడు తెరపై ఆవిష్కరించారు.

# పెళ్లి వరకు వెళ్లి వెనక్కి వచ్చా..

## -వివాహం చేసుకోకుండానే తల్లిని అవుతా : శృతి హాసన్



నటి శృతి హాసన్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలపై మరోసారి ఓపెన్‌గా మాట్లాడింది. నటి సోహా అలీ ఖాన్ నిర్వహిస్తున్న 'ఆల్ అబౌట్ హర్' పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న శృతి హాసన్.. పెళ్లి, జీవిత భాగస్వామి, మాతృత్వం, తన ఆరోగ్య సమస్యల గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించింది. ముఖ్యంగా పెళ్లి విషయంలో తన ఆలోచనలను స్పష్టంగా చెప్పడంతో ఆమె వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. తన జీవితంలో ఒకసారి పెళ్లి వరకు వెళ్లానని, అయితే చివరికి ఆ నిర్ణయం నుంచి వెనక్కి వచ్చానని శృతి హాసన్ వెల్లడించింది. జీవితంలో ఒక భాగస్వామి ఉండటం తనకు ఇష్టమే కానీ.. పెళ్లి అనే వ్యవస్థలో తప్పనిసరిగా ఇమిడిపోవాల్సిన అవసరం తనకు లేదని చెప్పింది.సంప్రదాయాలపై తనకు గౌరవం ఉన్నప్పటికీ.. పెళ్లి పేరుతో భారీగా ఖర్చు చేయడం, చట్టపరమైన ప్రక్రియలోకి వెళ్లడం తనకు పెద్దగా నచ్చదని పేర్కొంది. ఆ మొత్తాన్ని ఇతర మంచి పనులకు, ముఖ్యంగా అవసరమైన వారికి సహాయం చేయడానికి ఉపయోగిస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. పెళ్లి అనేది కేవలం ఒక కాగితంపై సంతకం చేయడం కాదని.. ఇద్దరు వ్యక్తులు ప్రతిరోజూ ఒకరినొకరు ప్రేమించుకుంటూ, అర్థం చేసుకుంటూ కలిసి ఉండటమే ముఖ్యమని శృతి హాసన్ చెప్పింది. ఇదే సందర్భంగా తన ఆరోగ్య పరిస్థితి గురించి కూడా శృతి హాసన్ మాట్లాడింది. తనకు చిన్న వయసులోనే పీసీఓఎస్ (పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్)కు సంబంధించిన సమస్యలు ఉన్నాయో లేదో తెలియని పరిస్థితి ఎదురైందని చెప్పింది. భవిష్యత్తులో పిల్లలను కనడం కష్టమవుతుందని వైద్యులు చెప్పిన సందర్భం కూడా ఉందని వెల్లడించింది. ఈ కారణంగా మాతృత్వం గురించి మాట్లాడాలన్నా తనలో భయం ఉండేదని శృతి హాసన్ తెలిపింది. అయితే ఇటీవల తన స్త్రీ వైద్య నిపుణురాలితో మాట్లాడిన తర్వాత మాతృత్వంపై తన ఆలోచనల్లో మార్పు వచ్చిందని చెప్పింది. తల్లిగా మారాలన్న కోరిక తనకు ఉందని శృతి హాసన్ స్పష్టం చేసింది. అయితే అందుకు తప్పనిసరిగా పెళ్లి చేసుకోవాల్సిన అవసరం లేదని ఆమె అభిప్రాయపడింది. తల్లిగా మారేందుకు ప్రస్తుతం ఎన్నో మార్గాలు ఉన్నాయని తెలుసుకున్నానని చెప్పింది. పెళ్లి కాకుండానే తన సొంత బిడ్డకు తల్లి కావడంతో పాటు.. అవసరమైతే ఒక బిడ్డను దత్తత తీసుకోవడానికి కూడా తాను సిద్ధంగా ఉన్నానని శృతి హాసన్ వెల్లడించింది. మాతృత్వానికి జీవసంబంధమైన బిడ్డ మాత్రమే ఏకైక మార్గం కాదని, దత్తత కూడా ఒక మంచి అవకాశమని ఆమె అభిప్రాయపడింది.



# నా జీవితంలో ఆ సినిమా చేసి తప్పు చేశా..

## నేను అలాంటి పాత్ర చేశానని తిట్టారు.. హీరోయిన్ సదా.

తెలుగు ప్రేక్షకుల గుండెల్లో 'జయం' సినిమాతో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న హీరోయిన్ సదా. తొలి సినిమాతోనే అద్భుతమైన విజయాన్ని అందుకున్న ఆమె, తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం, కెరీర్‌లో ఎదుర్కొన్న ఎదురుదెబ్బలు, డ్యాన్స్ షో 'ఢీ' నుంచి తప్పుకోవడంపై పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. దర్శకుడు తేజా తనకు 'జయం' చిత్రంతో అవకాశం ఇవ్వడం తన అదృష్టమని సదా పేర్కొన్నారు. అయితే, సినీ పరిశ్రమలో గాడ్‌ఫాదర్ లేదా సరైన గైడెన్స్ ఇచ్చే వ్యక్తులు లేకపోవడం వల్ల కెరీర్‌లో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నానని చెప్పారు. తన ప్రమేయం లేకుండానే కొన్ని ప్రాజెక్టులు చేజారిపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నితిన్ సినిమాలో 'రాను రాను అంటుందో చిన్నదో' పాట రీమేక్ సమయంలో తనను కాంటాక్ట్ చేయడానికి ప్రయత్నించామని నిర్మాతలు తెలిపారని, కానీ నిజానికి తన వరకు ఆ ఆఫర్ అసలు రాలేదని స్పష్టం చేశారుమధ్యలో ఏం జరుగుతోందో, తన వద్దకు ఆఫర్లు రాకుండా ఎవరు ఆపుతున్నారో తనకూ అర్థం కావడం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. బుల్లితెరపై అత్యంత ఆదరణ పొందిన 'ఢీ' డ్యాన్స్ షోలో జడ్జిగా వ్యవహరించిన సదా, వరుసగా మూడేళ్ల పాటు చేసిన తర్వాత ఒకే రకమైన రొటీన్ అనిపించడంతో చిన్న బ్రేక్ తీసుకున్నానని తెలిపారు.అలాగే, తమిళంలో తాను నటించిన 'టార్చ్ లైట్' సినిమా గురించి మాట్లాడుతూ..నేను చాలా సిగ్గుపడే స్వభావం ఉన్నదాన్ని, కానీ ఒక మహిళ జీవిత కథ ఆధారంగా వచ్చిన సబ్జెక్ట్ కావడంతో ధైర్యం చేసి ఆ బోల్డ్ పాత్రలో నటించాను. కానీ ప్రేక్షకులు దానిని కథగా చూడకుండా 'సదా ఇలాంటి పాత్ర ఎందుకు చేసింది?' అని ప్రశ్నించడం నన్ను తీవ్రంగా షాక్‌కు గురిచేసింది" అని ఆవేదన చెందారు. సినిమాలకు కొన్ని సంవత్సరాలు దూరంగా ఉన్నప్పటికీ, తిరిగి వచ్చినప్పుడల్లా ప్రేక్షకులు అదే ప్రేమను, ఆదరణను చూపిస్తున్నారని సదా ఆనందం వ్యక్తం చేశారు.

# వీచే గాలికి అత్తరద్దిందెవ్వరూ..



విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం 'రణబాలి' దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకురానున్న విషయం తెలిసిందే. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమా నుంచి 'ఏందయ్యా సామీ' అనే పాటను విడుదల చేశారు. నాయకానాయికల పెళ్లి నేపథ్యంలో ఈ పాటను చిత్రీకరించారు. 19వ శతాబ్దంలో పెళ్లి సందడి ఎంత శోభాయమానంగా ఉందో ఈ పాటలో ఆవిష్కరించారుఅజయ్-అతుల్ స్వరపరచిన ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రచించారు. శ్వేతామోహన్, అజయ్ గోగవలే ఆలపించారు. 'ఏందయ్యా సామీ..ఇట్ల గాస్తాందీ వెన్నెల, ఉపేస్తా ఉంది సిత్తరాలా ఉయ్యాలా, వీచే గాలికి అత్తరద్దిందెవ్వరూ, మారే ఝూముకి మందుపెట్టిందెవ్వరు, మాయదారి మనస్సాగక జాగరమన్నరా..' అంటూ అర్థవంతంగా ఈ పాట సాగింది. 19వ శతాబ్దం బ్రిటీష్ పాలనాకాలం నాటి యథార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.

# ప్యారడైజ్‌లో అన్నీ సర్‌ప్రైజ్‌లే!



ఇందులో నా పేరు సుబ్బలక్ష్మి. అంతా సుబ్బు అని పిలుస్తుంటారు. జడల్ జర్నీలో లవ్ పార్టనర్‌గా కనిపిస్తాను. అలాగే నాకంటూ ఓ జర్నీ ఉంటుంది. అది చాలా భిన్నంగా ఉంటుంది. ఈ సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లుంటాయి. అవన్నీ బిగ్ స్క్రీన్ మీదే చూడాలి' అని కథానాయిక కయాదు లోహర్ అన్నారు. నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన 'ది ప్యారడైజ్' సినిమాలో ఆమె కథానాయిక. చెరుకూరి సుధాకర్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 24న విడుదల కానున్నది. ఈ సందర్భంగా మంగళవారం కయాదు లోహర్ విలేకరులతో ప్రత్యేకంగా మాట్లాడారు.నాది ఇందులో నటనకు అవకాశం ఉన్న పాత్ర. కథలో కూడా కీలకంగా ఉంటుంది. ఆ పాత్ర గురించి ఇప్పుడే రివీల్ చేయలేను. నాని, శ్రీకాంత్ ఓదెల, అనిరుధ్ లాంటి టీమ్ పనిచేసిన సినిమాలో భాగం కావడం గొప్ప అనుభవం. 'డ్రాగన్' చూశాకే ఈ పాత్ర నేను చేయగలనని శ్రీకాంత్ నమ్మారు. టెస్ట్‌లుక్ చేసి నన్ను సెలక్ట్ చేశారు. ఇది నా కెరీర్‌లోనే పెద్ద ప్రాజెక్ట్' అని కయాదు తెలిపారు. జడల్‌గా నాని విశ్వరూపాన్ని ఇందులో చూస్తారని, ఆయనలాంటి స్వీట్, హంబుల్ పర్సన్‌తో కలిసి పనిచేయడం అదృష్టమని, శ్రీకాంత్ ఓదెల విజన్ ఉన్న అరుదైన దర్శకుడని, నిర్మాత సుధాకర్ చెరుకూరి ఎక్కడా రాజీ పడకుండా ఈ సినిమాను నిర్మించారని కయాదు పేర్కొన్నారు.